ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com



## సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715



సంపుటి-1 | సంచిక - 69 | సోమవారం 8 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati








## గోవా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం

# 25 మంది ఆహుతి

- నైట్ క్లబ్‌లో సిలెండర్ పేలుడుతో దుస్సంఘటన..
- పనాజీకి 25 కిమీ..లలో వున్న బిర్చ్‌బై రోమియో లేన్ క్లబ్..
- చలికాలం ఆస్వాదించేందుకు హాజరైన పర్యాటకులు..
- మంచి జోష్‌లో వున్న సమయంలో అగ్ని ప్రమాదం..
- విషయం తెలియగానే సీఎం ప్రమోద్ సావంత్ సంఘటనా స్థలానికి..
- ఉన్నతాధికారులు చేరుకుని వెంటనే సహాయక చర్యలు..
- సమగ్ర దర్యాప్తుకు ఆదేశాలు..

**పనాజి, డిసెంబర్ 7 :**

గోవాలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. సజీవ దహనం అయ్యారు. ఈ ఘటన పట్ల ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. సమాచారం అందిన వెంటనే ఆయన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సిలిండర్ పేలుడు కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.నార్త్ గోవా జిల్లాలోని అర్పోరాలో ఈ దుర్ఘటన సంభవించింది. రాజధాని పనాజీకి సుమారు 25 కిలో మీటర్ల దూరంలో ఉంటుందీ అర్పోరా. ఇక్కడికి పర్యాటకుల తాకిడి అధికం. చలికాలాన్ని ఆస్వాదించడానికి డిసెంబర్ లో పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి చేరుకుంటోన్నారు. ఈ పరిస్థతుల్లో ఇక్కడి 'బిర్చ్ బై రోమియో లేన్' అనే నైట్ క్లబ్ లో వీకెండ్ పార్టీని నిర్వహించారు. పార్టీ జోరుగా సాగుతున్నప్పుడు అగ్నిప్రమాదం సంభవించింది. బాలీవుడ్ మూవీ షోలే సినిమాలోని మెహబూబా ఓ మెహబూబా పాటకు డ్యాన్స్ చేస్తున్న సమయంలో అంతా మంచి జోష్లో ఉన్నారు. ఆ ప్రాంగణమంతా ఈలలు- కేరింతలు అన్నట్లు ఉంది. అయితే సడెన్గా అంతా నిశ్శబ్దం అయ్యారు. డ్యాన్సర్ వెనుకాల గోడకు అమర్చిన చెక్క నుంచి మంటల జాడ కనిపించడంతో ఏదో జరగబోతుందని గ్రహించారు. కొంతమంది ఏం జరుగుతుందోనని పైకి వెళ్లగా, మరికొంతమంది వంట

2లో

# ఎమ్మెల్యేలపై ఫోకస్

- 37 మంది ఎమ్మెల్యేల పనితీరు అధ్వాన్నం..
- అనేక మార్గాల్లో సర్వేల ద్వారా నివేదికలు..
- లోక్‌సభ కమిటీ ఏర్పాట్ల ఆలస్యంపై అసహనం..
- వారంలోపు పూర్తి చేయాలని ఆదేశం..
- సరిగా పనిచేయని వారిని భవిశ్యత్తులో అవకాశాలు దూరం...



**అమరావతి, డిసెంబర్ 7 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేల పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. కేబినెట్ సమావేశాలు. పార్టీ మీటింగ్స్ లోనూ ఎమ్మెల్యేల పని తీరు పై పలు సందర్భాల్లో హెచ్చరికలు చేసారు. నేరుగా వారితో మాట్లాడారు. నాలుగైదు మార్గాల్లో సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు. 37 మంది ఎమ్మెల్యేల పని తీరు సరిగ్గా లేదని తేల్చారు. వీరి పనితీరు మెరుగు పరుచుకోకపోతే భవిశ్యత్తులో అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. వీరి నియోజకవర్గాల పైన ప్రత్యేకంగా దృష్టి సారించారు. అదే సమయంలో పార్టీ నాయకత్వానికి కీలక ఆదేశాలు ఇచ్చారు.సీఎం చంద్రబాబు సొంత పార్టీ ఎమ్మెల్యేల పని తీరు పైన నిరంతరం ఫోకస్ చేస్తున్నారు. పార్టీ పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రతీ నియోజకవర్గం నుంచి అందుబాటులో ఉన్న అన్ని మార్గాల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. తాజా నివేదికల మేరకు 37 మంది ఎమ్మెల్యే ల పని తీరు మెరుగుపడాల్సి ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాల మీద ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. నిరంతర సమీక్షలు, ఒక్కొక్కరితో ముఖాముఖి సమావే శాల ఫలితంగా ఎమ్మెల్యేలు, నేతల పనితీరు మెరుగైందని వెల్లడించారు. నేతలకు కేడర్‌తో వచ్చిన అంతరం తగ్గిందని వివరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సహా బ్యాక్ ఆఫీస్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశమయ్యారు.పార్టీ కీలక బృందంతోనూ రెండున్నర గంటల పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక ఆదేశాలిచ్చారు. పార్టీ లోక్‌సభ నియోజకవర్గ కమిటీ నియామకం లో జరుగుతున్న జాప్యంపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే శనివారం నాటికల్లా (మిగతా 2లో)

## ఆంధ్ర యూనివర్సిటి మాజీ వీసీ

# ప్రసాద్‌రెడ్డి జైలుకు




**అమరావతి, డిసెంబర్ 7 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డిపై నమోదైన కోర్టు ధిక్కార కేసులో సంచలన తీర్పు వెలువరించింది. నూకన్న దొర కేసులో కోర్టు ధిక్కారానికి బాధ్యుడిగా తేల్చిన హైకోర్టు ధర్మాసనం ఆయనకు నెల రోజుల సాధారణ జైలు శిక్షతోపాటు, రెండు వేల రూపాయల జరిమానా విధించింది. ప్రసాద్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఆదేశాలను పాటించలేదని హైకోర్టు నిర్ధారించింది.కోర్టు ధిక్కార నేరం క్రింద సంచలన తీర్పు అయితే ప్రసాద్ రెడ్డి తరపున న్యాయవాది అభ్యర్థన (మిగతా 2లో)

## మహిళా ప్రయాణీకుల కోసం

# కీలక నిర్ణయం



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 7 :**

ఇండియన్ రైల్వే మహిళా ప్రయాణికులకు, వృద్ధులకు భారీ శుభవార్త చెప్పింది. ప్రయాణికుల సౌకర్యం కోసం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్న రైల్వే తాజాగా మరొక శుభవార్తను ప్రకటించింది. ముఖ్యంగా రైళ్లలో ప్రయాణం చేసే మహిళలు వృద్ధులు ఇబ్బంది పడకుండా ఉండేలా బెర్తుల కేటాయింపులకు కీలక మార్పులను రైల్వే ప్రకటించింది.ఇకపై 45 సంవత్సరాలు పైబడిన మహిళలు, వృద్ధులు రైలు టికెట్ బుకింగ్ సమయంలో లోయర్ బెర్త్ ని ఎంపిక చేసుకోక పోయినప్పటికీ, వారికి టికెట్ బుకింగ్ ఆటోమేటిగ్గా లోయర్ బెర్తులకే కేటాయించబడుతుందని పేర్కొంది. రైళ్ళలో (మిగతా 2లో)

# వైసీపీ పోరుబాట తీవ్రం

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకం..
- ఈనెల 17న గవర్నర్‌ను కలవనున్న జగన్..
- రాజ్ భవన్ నుంచి ఖరారైన అపాయింట్‌మెంట్..
- కోటి సంతకాల ప్రతి గవర్నర్ దృష్టికి...



**అమరావతి, డిసెంబర్ 7 :**

మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం పైన పోరుబాట తీవ్రతరం చేయాలని డిసైడ్ అయ్యారు. జనవరి నుంచి బస్సు యాత్రకు జగన్ సిద్ధమయ్యారు. అందులో భాగంగా ముఖ్య నేతలతో భేటీకి నిర్ణయించారు. ఇదే సమయంలో మెడికల్ కాలేజీల పైన పోరు కొనసాగించాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కొత్త కార్యాచరణ ఖరారు చేస్తున్నారు. కాగా.. గవర్నర్ తోనూ భేటీకి జగన్ నిర్ణయించారు. ఈ మేరకు ముహూర్తం ఖరారైంది.మాజీ ముఖ్యమంత్రి జగన్ రాజకీయంగా కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ విధానం అమలు చేయాలని నిర్ణయించింది. దీనిని జగన్ వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే ఈ అంశం పైన వైసీపీ నిరసనలు కొనసాగిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కోటీ సంతకాలు సేకరించింది. కాగా.. ఈ నెల 17న జగన్ గవర్నర్ ను సమావేశం కానున్నారు. పార్టీ ముఖ్య నేతలు, ప్రజా (మిగతా 2లో)

## బిజెపి వైపు చూస్తున్న ?

# విజయసాయిరెడ్డి



2లో

# మహిళలకు రుణాలు

- డ్వాక్రా మహిళా సంఘాలకు భారీగా రుణాలు..
- స్వయం ఉపాధిని కల్పించడమే లక్ష్యం..
- ఒక్కో మహిళకు రూ లక్ష నుంచి రూ 8లక్షల రుణం..
- రుణగ్రహీత మరణిస్తే స్త్రీనిధి సురక్ష యోజనకింద రద్దు..



**అమరావతి, డిసెంబర్ 7 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు మరో శుభవార్త చెప్పింది. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడానికి మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడానికి, స్వయం ఉపాధి కల్పించడానికి సబ్సిడీ కార్యక్రమాలతో చేయూత నివ్వనుంది.రెండు నూతన పథకాలను ప్రారంభించి మహిళల కోసం అమలు చేయాలన్న ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. ఇక ఈ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలలోని ఒక్కో మహిళకు లక్ష నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. మహిళా స్వయం సహాయక సంఘాలకు తోడ్పాటును అందించాలన్న ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం స్త్రీ నిధి పథకం కింద మరో రెండు పథకాలను ప్రవేశపెడుతుంది. ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి ద్వారా డ్వాక్రా గ్రూపు సభ్యుల పిల్లల ఉన్నత విద్య, వారి వివాహాల కోసం ఆర్థికంగా చేయూతనిస్తుంది. పేద, మధ్య (మిగతా 2లో)

# విమాన చార్జీల తగ్గింపు

- ఒకేరోజు దేశంలో 550కి పైగా విమానాలు రద్దు..
- ఇష్టారాజ్యంగా చార్జీల పెంపుపై కేంద్రం కొరడా
- విమాన సంస్థలన్నింటికీ కొత్తచార్జీల శ్లాబ్ ప్రకటన
- ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా చర్యలు..



**న్యూఢిల్లీ, డిసెంబర్ 7 :**

దేశంలో అతిపెద్ద పౌర విమానయాన సంస్థ ఇండిగో ఫ్లైట్లు నేడు కూడా రద్దయ్యాయి. 20 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజు 550కి పైగా విమానాలను రద్దు చేసింది. దీనివల్ల దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో తీవ్ర గందర గోళం నెలకొంది. ఈ అంతరాయం వేలాది మంది ప్రయాణికులను గంటల తరబడి ఎయిర్ పోర్టుల్లో పడిగాపులు పడేలా చేసింది. అక్కడే చిక్కుకు పోయేలా చేసింది. ఇండిగో విమాన ప్రయాణికులు నరకం చవి చూస్తోన్నారు.ఇదే అదనుగా ఇతర పౌర విమానయాన సంస్థలన్నీ కూడా ఇష్టారాజ్యంగా ఛార్జీలను పెంచేశాయి. అతి తక్కువ దూరానికి కూడా వేలకు వేల రూపాయలను వసూలు చేస్తోన్నాయి. విమానా శ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణి కులకు ఇది మరింత ఇబ్బందులకు గురి చేసింది. ఊపిరాడనివ్వని దుస్థితిలోకి నెట్టింది. హైదరాబాద్ నుండి ముంబైకి రెండు స్టాప్‌లతో కూడిన ఎయిర్ ఇండియా విమానానికి ఎకానమీ క్లాస్, వన్ వే టికెట్ ధర రూ. 70,329, హైదరాబాద్ (మిగతా 2లో)

# 25 మంది ఆహుతి

(మొదటి పేజి (తరువాయి)

గదిలో దాక్కునే యత్నం చేశారు.
ఇక డ్యాన్సర్లు, మ్యుజిషియన్లు అంతా బయటకు పరుగులు తీశారు. వారి మ్యూజికల్ సామాగ్రిని అక్కడే వదిలి బయటకు వెళ్లిపోయే యత్నం చేశారు. ఆ క్లబ్ను అంతే వేగంగా మంటలు చుట్టుముట్టాయి. ఒక్కసారిగా భారీ అగ్ని ప్రమాదం జరిగిపోయింది. ఈ ఘటనలో 25 మంది వరకూ ప్రాణాలు కోల్పోగా, అందులో ఎక్కువమంది ఆ క్లబ్ సిబ్బంది ఉన్నారు. ప్రమాదం ఎలా జరిగింది అనే దానిపై దర్యాప్తు చేపట్టారు. ఆ క్లబ్ యాజమాన్యం అజాగ్రత్త వల్ల జరిగిందా.. లేక వేరే కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు అధికారులు. అర్పోరా మొత్తం హాహాకారాలతో నిండిపోయింది. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే గోవా పోలీస్ డైరెక్టర్ జనరల్ అలోక్ కుమార్ సహా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. రాత్రి 12:04 నిమిషాలకు పోలీసు కంట్రోల్ రూమ్కు అగ్నిప్రమాదం సమాచారం అందిందని అలోక్ కుమార్ తెలిపారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళం, హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. మృతదేహాలన్నీ వెలికితీశారు. ఈ ప్రమాదంలో 25 మంది మరణించినట్లు ధృవీకరించారు. క్లబ్ గ్రౌండ్ ఫ్లోర్లోని వంటగదిలో సిలిండర్ పేలుడే ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోంది. ఈ విషాద ఘటన తెలియగానే సీఎం ప్రమోద్ సావంత్, ఎమ్మెల్యే మైఖేల్ లోబో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి, క్షతగాత్రుల చికిత్స గురించి ఆరా తీశారు. క్లబ్లో భద్రతా నిబంధనలు పాటించలేదని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సీఎం సావంత్ వెల్లడించారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించినప్పటికీ క్లబ్ను నడపడానికి అనుమతించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పర్యాటక సీజన్ ఊపందుకున్న సమయంలో ఇది దురదృష్టకర సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మహిళలకు రుణాలు



(మొదటి పేజి (తరువాయి)

తరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం ప్రభుత్వం ఈ రెండు పథకాలను అందించడానికి రెడీ అయింది. మరో రెండు రోజుల్లో ఈ పథకాల ద్వారా మహిళల ఖాతాలలో డబ్బులు జమ కానున్నాయి. స్త్రీనిధి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధికి ఎనిమిది లక్షల రూపాయల వరకు, కుటుంబ ఖర్చులకు ఒక లక్ష రూపాయల వరకు రుణాలను పొందవచ్చు. ఈ రుణాలు నేరుగా 48గంటల్లోనే మహిళల బ్యాంకు ఖాతాలలో జమవుతాయి. ఈ రుణాలు తీసుకున్న తర్వాత రుణ గ్రహీత మరణిస్తే, ఆ కుటుంబం పైన భారం పడకుండా స్త్రీనిధి సురక్ష యోజన కింద రుణాన్ని రద్దు చేసే వెసులుబాటు కూడా ఉంది. అయితే స్వయం సహాయక సంఘాల మహిళల పనితీరును బట్టి, ఆర్థికంగా వారి బలోపేతమైన విధానాన్ని బట్టి వారిని ఏ,బి,సి,డి గ్రేడ్లుగా వర్గీకరించి రుణాలను అందిస్తున్నారు. ఏ గ్రేడ్ సంఘానికి కోటి రూపాయల వరకు, బి గ్రేడ్ సంఘానికి 90 లక్షల రూపాయలు, సీ గ్రేడ్ సంఘానికి 80 లక్షల రూపాయలు, డి గ్రేడ్ సంఘానికి 70 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తారు. పిల్లల ఉన్నత విద్య, వివాహాలు వంటి ఖర్చులకు అధిక వడ్డీ అప్పులు తగ్గించడానికి ఈ సౌకర్యం వీరికి ఎంతగానో తోడ్పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, వారి కుటుంబాల ఉన్నతికి పిల్లల చదువులకు, పెళ్ళిళ్లకు దోహదం చేస్తుంది. మహిళలు ఆర్థిక ప్రగతితో, గౌరవంగా తలెత్తుకు నిలిచేలా చేస్తుంది.

## బిజెపి వైపు చూస్తున్న..?

# మాజీ వైసీపీ నేత విజయసాయిరెడ్డి



**అమరావతి, డిసెంబర్ 7 :**

వైసీపీ మాజీ ముఖ్య నేత సాయి రెడ్డి ఈమధ్య చేస్తున్న సంచలన వ్యాఖ్యలను చూస్తూ ఆయన చూపు బిజెపి వైపు వెళ్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. తాను రాజకీయాల నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటిస్తూ సాయిరెడ్డి వైసీపీ వీడారు. అయితే, సాయిరెడ్డి బీజేపీలో చేరుతారనే ప్రచారం సాగింది. కొద్ది రోజుల క్రితం సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతారనే విశ్లేషణలు మొదలయ్యాయి. జగన్ కోటరీ గురించి మరోసారి వ్యాఖ్యలు చేసారు. అదే సమయంలో చంద్రబాబు, పవన్ గురించి ఆసక్తికర అంశాలు చెప్పారు. ఇప్పుడు సాయిరెడ్డి కొత్త డిమాండ్ చేస్తూ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. వైసీపీ మాజీ నేత సాయిరెడ్డి కొత్త అంశాన్ని ప్రస్తావించారు. వైసీపీలో కీలకంగా పని చేసిన సాయి రెడ్డి 2024 ఎన్నికల తరువాత పార్టీని వీడారు. జగన్ కోటరీ కారణంగానే తాను పార్టీ వీడుతున్నట్లు స్పష్టం చేసారు. ఆ తరువాత కాకినాడ పోర్టు, లిక్కర్ కేసుల్లో సాయిరెడ్డి వెల్లడించిన అంశాలు సంచలనంగా మారాయి. కాగా.. తాజాగా సాయిరెడ్డి రాజకీయాల్లోకి రీ ఎంట్రీ పైన ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. మరోసారి జగన్ కోటరీ గురించి తన వాదన వినిపించారు. పవన్ తో ఉన్న స్నేహం గురించి ప్రస్తావన చేసారు. తాను కొత్త పార్టీ పెట్టే ఆలోచన లేదని.. రాజకీయంగా తన భవిష్యత్ పైన ఆయన చేసిన విశ్లేషణ కొత్త చర్చకు కారణమైంది. కాగా.. ఇప్పుడు సాయిరెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా హిందూ మతం ప్రస్తావన చేస్తూ ట్వీట్ చేసారు. ఇదే అంశం పైన ప్రభుత్వం ముందు తన డిమాండ్ ఉంచారు. సాయిరెడ్డి తాజాగా చేసిన ట్వీట్ లో.. హిందూ మతంపై కుట్రలు సహించేది లేదని మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి స్పష్టం చేశారు. డబ్బు ఆశ చూపి.. మతం మార్చాలని ప్రయత్నిస్తే మాత్రం అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి.. గుణపాఠం నేర్పిద్దామని ఆయన పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన మత మార్పిడులపై కమిటీ వేసి విచారణ జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ధర్మం కోసం హిందువుల్లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఒక్కటవ్వాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. అదే భారతదేశానికి రక్ష ..శ్రీరామ రక్ష అని తెలిపారు. దీంతో, సాయిరెడ్డి ఇప్పుడు హిందూ మతంపై కుట్రలు చేస్తే సహించేది లేదంటూ ఆయన వ్యాఖ్యానించడం చర్చకు తెర తీసింది. గతంలో ఎన్నడూ మతం గురించి మాట్లాడని విజయసాయిరెడ్డి హిందూమతం గురించి మాట్లాడటం రాజకీయంగా పలు చర్చలకు దారితీస్తోంది. జాతీయ పార్టీలో చేరే ఉద్దేశ్యం తోనే ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారనే విశ్లేషణ వినిపిస్తోంది. అదేవిధంగా విజయసాయిరెడ్డికి మాజీ సిఎం వైయస్ జగన్మోహన్రెడ్డి అంతర్గతంగా మంచి అన్యూన్యత కొనసాగుతోందన్న చర్చలూ కొనసాగుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం ఇరువురు కలసి ఆడుతున్న నాటకమని మరికొంతమంది ద్వితీయశ్రేణి నాయకులు విమర్శిస్తున్నారు. విజయసాయిరెడ్డిని బిజెపిలోకి పంపి వచ్చే ఎన్నికల్లో బిజెపి వైసీపీ దోస్తీతో గెలుపుదిశగా అడుగులు పడుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. రాజకీయాల్లో ఎవరు కూడా ఒకే పార్టీలో కొనసాగే పరిస్థితులు లేవని ఎక్కడ తమకు అనుకూలం అయితే ఆ పార్టీల్లోకి మారే సంస్కృతి దేశంలో కొనసాగుతోంది. ఈనేపథ్యంలో విజయ సాయిరెడ్డి జగన్ చుట్టూ వున్న కోటరీ పై వ్యతిరేకతతో బైటికి వచ్చారా.. అంతర్గతంగా వైసీపీ అనుమతితోనే బైటికి వచ్చి వైసీపీ అంటే పడనట్టుగా విజయసాయిరెడ్డి అప్పుడప్పుడూ ప్రెస్మీట్లు పెడుతున్నారని పలు రాజకీయ నేతలూ వారి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. విజయసాయిరెడ్డి వైసీపీలోనే కొనసాగితే ప్రధాన నాయకుడు కావడంతో తనపై కూడా కూటమి నాయకులు కేసులు బనాయించి జైలుకు పంపుతారన్న అనుమానంతో వైసీపీని విజయసాయి వీడినట్లు మరికొంతమంది వాదన. ఎవరి అభిప్రాయాలు ఎలాగున్నా హిందుత్వంపై సాయిరెడ్డి మాటలు చూసేఉత్తి బీజెపివైపే వెళ్లవచ్చన్న చర్చలు కొనసాగుతుండటం గమనార్హం. అయితే సాయిరెడ్డి భవిష్యత్ అడుగులు ఏంటనేది త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# విమాన చార్జీల తగ్గింపు



(మొదటి పేజి (తరువాయి)

హైదరాబాద్ నుండి భోపాల్కు మరో ఎయిర్ ఇండియా ఫ్లైట్ ధర రూ. 90,000 వసూలు చేసినట్లు సమాచారం. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టింది. పౌర విమానయాన సంస్థలన్నింటికీ కూడా కొత్త ఛార్జీల శ్లాబ్ లను ప్రకటించింది. మొత్తం నాలుగు శ్లాబులతో కూడిన కొత్త ఛార్జీల వివరాలను పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది. కొత్త ఛార్జీలకు అదనంగా ఒక్క రూపాయి కూడా వసూలు చేయడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. ఈ సంక్షోభం సమసిపోయేంత వరకూ ఈ ఛార్జీలు కొనసాగుతాయి. ఈ ఛార్జీల పరిమితులు అన్ని రకాల బుకింగ్లకు వర్తిస్తాయి. నేరుగా కౌంటర్లల్లో కొనుగోలు చేసినా లేదా ఎయిర్లైన్ అధికారిక వెబ్సైట్ ద్వారా తీసుకున్నా లేదా వివిధ ఆన్లైన్ ట్రావెల్ ఏజెంట్ల ప్లాట్ఫారమ్ల ద్వారా పొందినా ఇవే ఛార్జీలు వర్తిస్తాయి. ఇందులో యూజర్ డెవలప్మెంట్ ఫీ, పాసింజర్ సర్వీస్ ఫీ, ఇతర పన్నులకు మినహాయింపు. బిజినెస్ క్లాస్ లేదా ఆర్సీఎస్- ఉడాన్ విమానాలకు వర్తించవు.

# మాజీ వీసీ ప్రసాద్‌రెడ్డి జైలుకు

(మొదటి పేజి (తరువాయి)

మేరకు ఈ తీర్పు అమలును డిసెంబర్ 22వ తేదీ వరకు న్యాయస్థానం సస్పెండ్ చేసింది. కోర్టు ఉత్తర్వులనే ధిక్కరించడం కోర్టు పట్ల గౌరవం చూపకుండా మొండిగా వ్యవహరించడం ప్రసాద్ రెడ్డి చేసినట్టు హైకోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది ఇటువంటి వ్యక్తి పైన కనికరం చూపించడం న్యాయవ్యవస్థకు నష్టమని ఘాటుగా వ్యాఖ్యలు చేసింది. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ను విధులనుండి తొలగించిన వీసీ అయితే అసలు ఇంతకీ ఏం జరిగిందంటే 19 సంవత్సరాల క్రితం 2006 జూలైలో ఆంధ్ర యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని బోటనీ విభాగంలో చేరిన నూకన్న దొర కాంట్రాక్ట్ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 17 ఏళ్ల పాటు సేవలు అందించారు. 2022 నవంబర్ 18వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ రెడ్డి నూకన్న దొరను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఉత్తర్వులు బేఖాతరు.. వీసీ ప్రసాద్ రెడ్డి పైన కోర్టు ధిక్కార కేసు అంతేకాకుండా 2022 మే నెల నుంచి ఆయనకు చెల్లించవలసిన జీతభత్యాలను కూడా నిలిపివేశారు. దీనిపైన నూకన్న దొర 2023 సంవత్సరంలో హైకోర్టును ఆశ్రయించగా మార్చి 7న న్యాయమూర్తి ఆయనను అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కానీ వీసీ ప్రసాద్ రెడ్డి ఆ ఆదేశాలను అమలు చేయలేదు. దీంతో నూకన్న దొర అప్పటి వీసీ ప్రసాద్ రెడ్డి పైన కోర్టు ధిక్కార కేసును ఫైల్ చేశారు. జైలు శిక్ష, జరిమానా విధిస్తూ సంచలన తీర్పు దీనిపైన హైకోర్టు ధర్మాసనం వాదనలు తాజాగా సంచలన తీర్పునిచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి ప్రసాద్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులను దిక్కరించినట్టు నిర్ధారించింది .ఫలితంగా ఈ ఏడాది నవంబర్ 24 శిక్ష, జరిమానా పడింది. అయితే తీర్పు ప్రతి తాజాగా వెల్లడయింది. ఆరువారాల పాటు తీర్పు అమలు వాయిదా హైకోర్టులో అప్పీలు చేసుకునేందుకు ప్రసాద్ రెడ్డి న్యాయవాది అభ్యర్థన మేరకు న్యాయస్థానం తీర్పు అమలును ఆరు వారాల పాటు వాయిదా వేసింది. ఈలోపు అప్పీల్ చేయకపోయినా, స్టే రాకపోయినా డిసెంబర్ 22 సాయంత్రం ఐదు గంటల లోపు హైకోర్టు రిజిస్ట్రార్ ముందు ఆయన లొంగిపోవాలని ఆదేశాలు ఇచ్చింది.

# శ్రీవారి బ్రేక్ దర్శనాలకు బ్రేక్



**తిరుమల, డిసెంబర్ 7 :**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ప్రారంభం అయ్యే వైకుంఠ ద్వార దర్శనాలు జనవరి 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా లక్షలాదిమంది భక్తులు శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉందని టీటీడీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే తొలి మూడు రోజుల కోసం మొత్తం 1,76,000 మంది భక్తులను ఈ- డిప్ ద్వారా ఎంపిక చేశారు. 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకే కేటాయించింది టీటీడీ. మొదటి మూడు రోజులు కూడా ప్రత్యేక ప్రవేశం, శ్రీవాణి దర్శనాలు రద్దయ్యాయి. మిగిలిన ఏడు రోజుల కోసం ఈ ఉదయం 10 గంటలకు శ్రీవాణి, మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్ లైన్ లో విడుదల అయ్యాయి. రోజుకు శ్రీవాణి- 1,000, ప్రత్యేక ప్రవేశం- 15,000 టికెట్లు జారీ చేశారు టీటీడీ అధికారులు. వైకుంఠ ఏకాదశి సహా తిరుమలలో జరిగే వివిధ సందర్భాలు, విశేష పర్వదినాల నేపథ్యంలో 15 రోజుల వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలకు బ్రేకులు పడ్డాయి. వీటికి సంబంధించిన వివరాలను టీటీడీ అధికారులు విడుదల చేశారు. 2026 జనవరి వరకు ఇది కొనసాగుతుంది. శ్రీవారి ఆలయంలో నిర్వహించే పలు పర్వదినాల వల్ల వీఐపీ బ్రేక్ దర్శనాలను ఆయా రోజుల్లో రద్దు చేశారు. ఈ నెల 23వ తేదీన మంగళవారం నాడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగనుంది. ఆ రోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉండవు. వైకుంఠ ఏకాదశి ముందు రోజైన 29 కలుపుకొని, 30వ తేదీ నుండి జనవరి 8వ తేది వరకు అంటే వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాలు ముగిసేంత వరకూ వీఐపీ బ్రేక్ దర్శనాలు అందుబాటులో ఉండవు. ఆ తర్వాత దీన్ని పునరుద్ధరిస్తారు. అదే నెల 25వ తేదీన రథ సప్తమి. ఈ పండుగ కారణంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు అయ్యాయి. ఆయా తేదీలకు ముందురోజు వీఐపీ దర్శనాలకు సంబంధించిన సిఫారసు లేఖలను కూడా టీటీడీ స్వీకరించదు.



# ఎమ్మెల్యేలపై ఫోకస్

(మొదటి పేజి (తరువాయి)

సభ్యుల పేర్లు నిర్ణయించాలని ఆదేశించారు. పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యుల ఎంపిక కోసం ముగ్గురు నేతలతో కమిటీలు వేశాం. వాళ్లు ఒక్కో నియోజకవర్గానికి వెళ్లి మూడేసి పేర్లు సిఫార్సు చేశారు. ఇప్పటికే అధ్యక్ష, కార్యదర్శుల పేర్లు నిర్ణయించాం. 32 మంది సభ్యుల పేర్లు పెండింగ్‌లో ఉన్నాయి. త్రిసభ్య కమిటీని పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించండి. ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ వారం రోజుల్లో లోక్‌సభ నియోజకవర్గ కమిటీ సభ్యుల తుది జాబితా పూర్తి చేయాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# వైసీపీ పోరుబాట తీవ్రం

(మొదటి పేజి (తరువాయి)

ప్రతినిధులతో కలిసి జగన్.. గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలవనున్నారు. ఈ మేరకు రాజ్‌భవన్ నుంచి అపాయింట్‌మెంట్ ఖరారయింది. రాష్ట్రంలో 10 కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజాభిప్రాయాన్ని గవర్నర్‌కి నివేదించడంతో పాటు, పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను కూడా గవర్నర్ గారికి చూపించనున్నారు. ఆ మేరకు 26 జిల్లాల నుంచి ఆ పత్రాలను ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తరలిస్తున్నారు. ఇదే సమయంలో ఆ రోజు పార్టీ ముఖ్య నేతలతోనూ జగన్ సమావేశం కానున్నారు. మెడికల్ కాలేజీ ల పైన పోరుబాట కొనసాగించాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కార్యాచరణ ఖరారు చేయటం తో పాటుగా జగన్ సైతం నిరసనలో పాల్గొనేలా షెడ్యూల్ ఫిక్స్ చేయనున్నారు. ఇక.. జనవరి చివరి వారం నుంచి జగన్ పార్టీ కేడర్ తో సమావేశాల కోసం బస్సు యాత్రకు సిద్దం అవుతున్నారు. ఈ పర్యటన.. షెడ్యూల్ పైన ముఖ్య నేతల భేటీలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇక నుంచి పూర్తి గా పార్టీకే సమయం కేటాయించాలని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్న పార్టీ నేతలు.. ఈ మేరకు కొత్త కార్యాచరణ ఫిక్స్ చేసే అవకాశం కనిపిస్తోంది.

# కీలక నిర్ణయం

(మొదటి పేజి (తరువాయి)

మహిళలు అప్పర్ బెర్త్ ల పైకి ఎక్కలేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో రైల్వే తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు, వృద్ధులకు చాలా సంతోషం కలిగిస్తుంది. సాధారణంగా రైళ్లలో మహిళలు, వృద్ధులకు లోయర్ బెర్త్ లను కేటాయిస్తారు. కానీ కొన్ని సందర్భాల్లో అప్పర్ బెర్త్ లను కూడా కేటాయించటం వలన వారు ఇబ్బంది పడుతున్నారు. ఇంతకుముందు ప్రయాణికులు బుకింగ్ సమయంలో లోయర్ బెర్త్ కావాలంటే ఎంచుకోవలసి వచ్చేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం బుకింగ్ సమయంలో ఎంపిక చేసుకోక పోయినప్పటికీ కూడా 45సంవత్సరాలు పైబడిన మహిళలకు, వృద్ధులకు భారతీయ రైల్వే ఆటోమేటిక్ గా లోయర్ వ్యక్తులను కేటాయించనుంది. ఈ మేరకు బుకింగ్ విధానంలో కీలక మార్పులను రైల్వే చేపట్టింది. అంతేకాదు దివ్యాంగులకు వారి సహాయకులకు కొన్ని బెర్త్ లను ప్రత్యేకంగా రిజర్వ్ చేస్తున్నట్టు పేర్కొంది. ఇదే విషయాన్ని రాజ్యసభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. స్లీపర్ కోచ్ లలో దివ్యాంగులు, మహిళలు, పెద్దలకు ఆరు నుండి ఏడు లోయర్ బెర్త్ లు, 3ఏసీలో 4నుండి 5, సెకండ్ ఏసీలో మూడు నుండి నాలుగు బెర్త్ లు కేటాయించనున్నారు. ఈ సౌకర్యం గర్భిణీ స్త్రీలకు కూడా వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం ఈ మార్పులను చేస్తున్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. రాజధాని, శతాబ్ది ఎక్స్ప్రెస్ రైళ్ల తో పాటు అన్ని రైళ్ల లోను ఈ మేరకు లోయర్ బెర్త్ ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల

# స్కూల్‌కై మేము సైతం



**నల్లమాడ, డిసెంబర్ 7 :**

శ్రీ సత్యసాయి జిల్లా, నల్లమాడలోని విభిన్న ప్రతిభావంతుల పాఠశాల అభివృద్ధికోసం మేము సైతం అంటూ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పూర్వపు విద్యార్థులు ముందుకొచ్చారు. నల్లమాడలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల అదనపు గదిలో నిర్వహిస్తున్న విభిన్న ప్రతిభావంతుల పాఠశాలకు వస్తు సామాగ్రి అవసరమని పాఠశాల ఉపాధ్యాయులు గతనెల 2వ తేదీన పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించిన 1993లో పదవతరగతి పూర్తీ చేసుకున్న వారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహించి న దివంగత నాగభూషణం కుమారుడు విశ్వనాథ్ పాఠశాలకు అవసరమైన కొంత సామాగ్రిని అదజేస్తానని ముందుకొచ్చారు. తన స్నేహితులతో కలసి తన తండ్రి జ్ఞాపకార్థం రెండు టేబుళ్లు, ఆరు కుర్చీలను అందజేశానని ఆదివారం పూర్వపు విద్యార్థి విశ్వనాథ్ తెలిపారు. ఇంకా అవసరమైతే తమవంతుగా సాయం అందజేస్తామని అప్పటి స్నేహ బృందం తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఫిరోజ్, దామోదర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీదేవి, ఉత్తమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహులుతో పాటు మండల విద్యాధికారి వేమనారాయణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయని రాధిక, నరసింహారావ్, శ్రీనివాస్‌రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు అన్నదమ్ముల మృతి

**అనంతపురం, డిసెంబర్ 7 :**

అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. నీటి కుంటలో పడి ఇద్దరు అన్నదమ్ముల దుర్మరణం పాలయ్యారు. ఆదివారం మామిడి తోటలో పని చేస్తూ నీళ్లు తాగేందుకు వెళ్లిన వీరిద్దరు ప్రమాదవశాత్తు కుంటలో పడి మరణించారు. కళ్యాణ దుర్గంకు చెందిన తలారి నాగేంద్ర (35), తలారి చరణ్ (26) మామిడి తోటలో కూలీలుగా పని చేస్తున్నారు. భోజనం అనంతరం మంచి నీరు తాగేందుకు ఈ సోదరులు ఇద్దరు సమీపంలోని నీటి కుంట వద్దకు వెళ్లారు. ఆ క్రమంలో తలారి నాగేంద్ర కాలు జారీ నీటి కుంటలో పడిపోయాడు. అతడిని రక్షించేందుకు సోదరుడు చరణ్ అందులో దిగాడు. నాగేంద్రను రక్షించే క్రమంలో చరణ్ సైతం నీట మునిగాడు. దీంతో వీరిద్దరి ప్రాణాలు కోల్పోయారు. తోటలో పని చేస్తున్న కూలీలు నీటి కుంట వద్దకు వెళ్లగా ఈ అన్నదమ్ముల మృతదేహాలు నీటిలో తేలుతున్నాయి. దాంతో ఈ సమాచారాన్ని గ్రామస్తులకు తెలియజేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు నీటి కుంట వద్దకు చేరుకుని ఆ మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం బ్రహ్మసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై నరేంద్ర కుమార్ ఘటన స్థలం వద్దకు చేరుకుని మృతదేహాలను కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఇద్దరు యువకుల మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నాగేంద్ర భార్య గర్భవతి అని గ్రామస్తులు తెలిపారు. నాగేంద్ర, చరణ్ మృతితో ఆ కుటుంబం కన్నీరుమున్నీరు అవుతోంది.



పెన్నానదికి నీటిని విడుదల చేసిన దృశ్యం

## చాగల్లు నుంచి పెన్నానదికి నీరు విడుదల

**తాడిపత్రి, డిసెంబర్ 7:**
చాగల్లు రిజర్వాయర్ నుంచి ఆదివారం మరోమారు పెన్నా నదికి నీరు విడుదల చేశారు. పెద్దపప్పూరు మండలం చాగల్లు రిజర్వాయర్‌కి పైనుంచి నీటి ప్రవాహం పెరగడంతో 250 క్యూసెక్కుల నీటిని హెచ్.ఎల్.సి అధికారులు పెన్నా నదికి విడుదల చేశారు. మరో మారు నీటిని విడుదల చేయడంతో పెన్నా పరివాహక ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆశ్రమంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్‌పర్సన్. శ్రీమతి. డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఎయిమ్ ఫర్ సేవా శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో 34 మంది విద్యార్థులకు అన్నదానం చేశారు. ఆదివారం కోవూరునగర్‌లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ సభ్యులు రేజీ కొరియన్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు అవగాహన సదస్సులో భాగంగా పద్యం చెప్తే పది రూపాయలు అనే ప్రయత్నంలో పిల్లలకు తెలుగులో పద్యం చెప్పి, భావం చెప్పడం స్టేజ్ ఫియర్ లేకుండా చేయడం బాగా మాట్లాడడం నేర్పించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలని, కోపం ఆవేశం వీటికి దూరంగా ఉంటూ వినయ విధేయతలతో జీవించాలని విద్యార్థులకు సూచించారు. మనం ఒక్కటే కాకుండా అందరూ బాగుండాలని మనస్తత్వాన్ని కలిగి ఉండాలని చెప్పారు. వీలున్న ప్రతి ఒక్కరూ చదువుకుంటున్న విద్యార్థులకు ఏదో ఒక రూపంలో వారి అవసరం నిమిత్తం సహాయం చేయాలన్నారు. విద్యార్థుల ఆకలి తీర్చడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు శ్రీస్వామి సత్యాత్మానంద, చక్రపాణి పాల్గొన్నారు.



భోజనం వడ్డిస్తున్న నిర్మల



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నిత్యసురభి ట్రస్ట్ చైర్‌పర్సన్ నిర్మల మురళి

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి హీరాపురం ఫయాజ్ బాషా ..

**తాడిపత్రి, డిసెంబర్ 7:**
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు కోరుతూ కోటి సంతకాల సేకరణను ఆదివారం తాడిపత్రిలోని 2, 3వ వార్డుల్లో రచ్చబండలో భాగంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి హీరాపురం ఫయాజ్ బాషా చేపట్టారు. ఈసందర్భంగా హీరాపురం ఫయాజ్ బాషా మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయకూడదని, వాటిని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడంతో పేదలకు అందుబాటులో ఉండే వైద్య సేవలకు విఘాతం కలుగుతుందన్నారు. ఇది పేద ప్రజల ఆరోగ్యానికి, వైద్య విద్యార్థులకు హాని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ కౌన్సిలర్, రియాజ్, వక్ఫ్ బోర్డు మాజీ చేర్మన్ షాషావలి, చవ్వా రాజశేఖర్ రెడ్డి, కుమార్, 4వ వార్డ్ ఇన్ ఛార్జ్ షబ్బీర్, ఖాజాపీర్, చిట్టి జాఫర్, షాషావలి, రసూల్, వైకాపా నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



సంతకాలు చేయిస్తున్న వైకాపా నేత ఫయాజ్ బాషా



కోటి సంతకాల సేకరణ చేపట్టిన ఫయాజ్ బాషా

## మండల పరిషత్ పాలకమండలి ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేయండి

### పడకేసిన అభివృద్ధి పనులు.. మురుగుతున్న నిధులు..

**రోళ్ల, డిసెంబర్ 7 :**
మండల పరిషత్ పాలకమండలి రద్దు కావడంతో మండలంలో మండల పరిషత్ నిధులతో చేపట్టబోయే పనులకు ఆటంకం ఏర్పడింది. పాలకమండలి రద్దయి నెలన్నర కావస్తున్నా కొత్తగా పాలకమండలి ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ రావడానికి ఆలస్యం అవుతుండడంతో మండలంలో అభివృద్ధి పనులు పడకేశాయి. అక్టోబర్ 29న పాలకమండలి రద్దయిన విషయం తెలిసిందే. మండల పరిషత్ నిధులు 70 లక్షల దాకా సిద్ధంగా ఉన్న అభివృద్ధి పనులు చేయడానికి పాలక మండలం నుంచి తీర్మానం చేయడానికి పాలకమండలి లేకపోవడంతో నిధులు మురుగుతున్నాయి. కావున కొత్త పాలకమండలి ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకొని మండలంలోని అభివృద్ధి పనులకు తోడ్పాటును అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.





పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పంపనూరును మారుద్దాం

### అట్టహాసంగా ఆలయ కమిటీ సభ్యులప్రమాణస్వీకారం 30 లక్షలతో సౌచాలయాల నిర్మాణానికి భూమి పూజ.. ఎమ్మెల్యే సునీత..

**ఆత్మకూరు, డిసెంబర్ 7 :**
పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పంపనూరు ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాథ స్వామి, పార్వతి దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణానికి సమీపంలో 30లక్షల స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో 22 సౌచాలయాల (మరుగుదొడ్ల) నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఛైర్మన్ గా వేణుగోపాల్ రెడ్డి, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత నూతన పాలక మండలి సభ్యులు శు భాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ఛైర్మన్ స్థానం కోసం, స్వామికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో ఎంతో మంది పోటీ పడ్డారన్నారు. కానీ మొదటి నుంచి స్థానికుడైన వేణుగోపాల్ రెడ్డికి ఈ అవకాశం కల్పించాలనుకున్నామన్నారు. సుబ్రహ్మణ్యస్వామి అంటే అందరికీ భక్తితో పాటు భయం కూడా ఉందన్నారు. స్వామి ఎంతో మహిమగల దైవం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఆలయ అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులు చిత్తశుద్ధితో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని మీ హయాంలో ఆలయ అభివృద్ధి బాగా జరగాలన్నారు. ఇక్కడికి వచ్చే వేలాది



శౌచాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సునీత

మంది భక్తులకు త్వరగా దర్శనం కావడంతో పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కమిటీ వారు భోజనం పెట్టడం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. ఆ కమిటీ సభ్యులకు పూర్తిగా సహకరించాలన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఇక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పుడు 30లక్షలతో సౌచాలయాల నిర్మాణం కూడా ప్రారంభించామన్నారు. ఆలయ అభివృద్ధికి రూ.14.50 కోట్లు కావాలని అంచనా వేశారన్నారు. ఈ నిధుల కోసం ముఖ్యమంత్రితో పాటు దేవాదాయశాఖ మంత్రి, ఇతర అధికారుల వద్దకు వెళ్దామని అంతా కలసి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్దామన్నారు. పంపనూరు బస్టాండ్ దగ్గర 6టాయిలెట్స్ నిర్మాణానికి మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం మరో 12 టాయిలెట్స్ నిర్మాణానికి అంచనాలు తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ఈ క్షేత్రం గురించి అంతా చెప్పుకునే విధంగా ఆలయాన్ని తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.





కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత. పాలకమండలి సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత.

## ఇమామ్ సాబ్ ఉరుసులో పాల్గొన్న మెట్టు విశ్వనాథరెడ్డి

**కనేకల్ డిసెంబర్ 7:**
మండల పరిధిలోని మాల్యం గ్రామంలో ఉన్న ఇమాం సాబ్ ప్రఖ్యాత దర్గాను రాయదుర్గం నియోజకవర్గ యువ నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఆదివారం సందర్శించారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని దర్గాలు స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. వైసీపీ కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి ,రాష్ట్ర సహాయ వైసిపి కార్యదర్శి ఉషారాణి, జిల్లా ఉపాధ్యక్షుడు మారం మారేంపల్లి మారెన్న, జడ్పిటిసి పద్మావతి జడ్పిటిసి పద్మావతి,మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు కేశవరెడ్డి, అనుబంధ సంఘాల నేతలు ఆర్కే బద్రి,సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, ఆదిగానపల్లి నాగరాజు పాల్గొన్నారు.



మాల్యం గ్రామంలోని ఇమాంసాబ్ దర్గాను దర్శించిన వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథరెడ్డి

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**యాడికి, డిసెంబర్ 7 :**
యాడికి మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి 36వ గ్రామోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ ఆరుద్ర నక్షత్రంలో కాశీ విశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకం పంచామృతాభిషేకంమహాభిషేకం అయ్యప్ప స్వామికి విశేష అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి హెూమం ఇప్పటివరకు 36 సార్లు చంద్రయ్య శెట్టి ఆదిత్య గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పంచహారతులు, మహా మంగళహారతి భక్తుల స్వహస్తాలతోపుష్పాభిషేకం మధ్యాహ్నం అన్న ప్రసాదం, రాత్రికి పడిపూజ అల్పాహారం, సోమవారం ఉదయం కన్య స్వాముల పూజ, స్వాముల పేట తుళ్ళి నాట్యం ఉంటాయి.



అయ్యప్ప స్వామి ఆలయంలో హెూమాలు నిర్వహిస్తున్న దృశ్యం

సోమవారం స్వామివారి రథోత్సవవం, 108 దీపాలతో చిన్నారులతో రథం వెంట శోభాయాత్ర ఉంటుంది.
అయ్యప్ప, మహిషాసురమర్దని, దుర్గా, శక్తి, భద్రకాళి వేషధారణలో నృత్య ప్రదర్శన యాడికి పురవీధుల్లో కొనసాగుతుంది. ఊరేగింపు ఉంటుందని అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలియజేశారు గంగవరం చంద్రయ్య శెట్టి, ఆదిత్య గ్రూప్ పరంధామయ్య, బండారు మణికంఠ, కండ్లపల్లి కోటేశ్వరుడు భీమరాజు, భూపాలం గిరియప్ప, పోకూరు మురళి, దుర్గా కూల్‌డ్రింక్స్ లక్ష్మీ జువెలర్స్ షణ్ముఖ రెడ్డి, నీలూరు చంద్రశేఖర్ రెడ్డి ,కొమ్మ ఈశ్వర్ రెడ్డి, కాసా సుశీలమ్మ, చంద్రమోహన్, బొంబాయి ఉమాదేవి, రమేష్ నాయుడు ,నగరి రంగడు, దాసరి శ్రీనివాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి భక్తులు కలశాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం









అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హెూమాలు నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, డిసెంబర్ 7:**
పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలిసిన చారిత్రాత్మక శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో ఆదివారం ఆరుద్ర నక్షత్రం పునస్కరించుకొని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, అభిషేకాలు గావించి, విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామికి మహా రుద్రాభిషేకం చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.



## నమాజు విశిష్టత వివరించిన విద్యార్థులు

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 7 :**
భగవంతుని చేరుకోవాలంటే భక్తి, నమాజ్‌తో చేరుకోగలమని విద్యార్థులు వివరించారు. నగరంలోని క్రీసెంట్ పాఠశాలలో విద్యతో పాటు మదరసాలో సంవత్సరం పాటు ఖురాన్ పఠణం యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ వర్ఫ్ బోర్డ్ ఛైర్మన్, కే యం షఫీవుల్లా , నగరంలోని మౌలాలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎం షఫీవుల్లా మాట్లాడుతూ దాదాపు 70 మంది విద్యార్థులు ఖురాన్ పఠించారన్నారు.. వారిలో ఆరుగురు విద్యార్థులు ఖురాన్ మొత్తం అభ్యసించారన్నారు. నమాజు చేయడం వల్ల మానసిక ప్రశాంతత, మోక్ష మార్గాలను సూచిస్తుందని విద్యార్థులు చక్కగా వివరించారన్నారు. అనంతరం ఆరు గురు విద్యార్థులకు ఖురాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో షమీం షఫీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




ఖురాన్ అందుకున్న విద్యార్థులతో మౌలాలీలు

## బి.సి.స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమనరీ ఉచిత శిక్షణ పరీక్ష

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 7 :**
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ సంచాలకుల ఆదేశాల మేరకు యూ.పి.యస్.సి. నిర్వహించే సివిల్స్ ప్రిలిమనరీ, మెయిన్స్ ఉచిత శిక్షణకు అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల నుండి దరఖాస్తు చేసిన వారికి అనంతపురం నగరంలోని బి.సి. స్టడీసర్కిల్ స్క్రీనింగ్ పరీక్ష ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడ లో శిక్షణ ఇస్తారు. ఈ స్క్రీనింగ్ పరీక్షకు 59 మందికి గాను 55 మంది హాజరయ్యారు నలుగురు గైర్హాజరు అయ్యారని బి.సి. స్టడీసర్కిల్ అధికారి కుష్బూ కొఠారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల స్టడీసర్కిల్స్ అధికారులు కుష్బూ కొఠారి, బి. రాజేంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షించారు. పరీక్ష నిర్వహణ అధికారిగా సి.మస్తాన్ ఇన్విజిలేటర్లుగా సుజాత, నాగమణి వ్యవహరించారు. కార్యక్రమంలో బి.సి. స్టడీ సర్కిల్ సిబ్బంది వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు జయప్రకాష్, గోపాల్ పాల్గొన్నారు



సివిల్స్ పరీక్షను పర్యవేక్షిస్తున్న అధికారులు

## ఇజితిమ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, డిసెంబర్ 7 :**
కదిరి పట్టణంలో కొత్త బైపాస్ రోడులో అనంతపురం, హిందూపురం జిల్లాల ఇజితిమ ఈనెల 27, 28 వ తేదీల్లోజరుగుతున్న సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలసి ఇజితిమ నిర్వహించే మైదానాన్ని,అక్కడి వసతులను ఎమ్మెల్యే కందికుంట పరిశీలించారు. అనంతరం మత పెద్దలతో మాట్లాడి ఇజితిమ విజవంతంగా జరుపుకునేందుకు కావలసిన ఏర్పాట్లను ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇంకా ఏమైనా అవసరాలు.చేయవలసిన పనులు ఏమైనా ఉంటే తెలియజేస్తే అన్ని విధాలుగా పనులు పూర్తి చేసే బాధ్యత తనపై ఉందని వెంకటప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంఓ ఇజితిమ నిర్వాహకులు,మతపెద్దలు,మున్సిపల్ కమిషనర్,డిఎస్పీ,టౌన్ సీఐ,రూరల్ సీఐ,విద్యుత్ శాఖ వారు, తదితరులు అధికారులు, ఎద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


విద్యుత్ సబ్ స్టేషన్

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బత్తలపల్లి, డిసెంబర్ 7:**
మండలంలోని కట్టకిందపల్లి 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో 8 ఎంవిఏ నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారి ఏఈ శివయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కట్టకిందపల్లి సబ్‌స్టేషన్ పరిధి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోతుందని, మరమ్మతులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు.

# దీపిక సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్..*

**అగళి, డిసెంబర్ 7 :**
తంబాలహట్టి గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ కుమారి దీపిక ప్రపంచస్థాయి అంధ మహిళల టి -20 క్రికెట్ వరల్డ్ కప్ లో భారత జట్టుకు సారథ్యం వహించి అద్భుత విజయాన్ని దేశానికి అందించిన సందర్భంగా సోమవారం 2 గంటలకు మడకశిర



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి,ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నారు. ఆమె సాధించిన ఈ విజయం మన నియోజకవర్గానికెంతో గర్వకారణం భవిష్యత్ తరాలకుస్ఫూర్తిదాయకం. ఆమెను సన్మానించే కార్యక్రమానికి అగళి మండల ప్రజలు,ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు,ఉద్యోగులు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ కోరారు.



వివదాలు వెల్లడిస్తున్న ఎస్ ఐ శోభారాణి

# ఐదుగురు జూదరుల అరెస్ట్

*రూ,2400నగదు స్వాధీనం.. ఎస్ఐ శోభారాణి*

**అగళి, డిసెంబర్ 7 :**
మండల పరిధిలోని దాసేగౌడనపల్లి గ్రామ శివారులో ఆదివారం జూదం (పేకాట) ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాటరాయుళ్ల పై దాడి చేసి వారి వద్ద నుండి రు, 2400 నగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన పేకాట మట్కా అక్రమ మద్యం అక్రమ ఇసుక రవాణా తదితర నిషేధిత కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు.

# ఘనంగా వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

*జడ్పీటీసీ అనంతరాజు ..*

**రొళ్ల, డిసెంబర్ 7 :**
మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామ సమీపంలోని దేవరబండ వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహన్ని ఘనంగా ప్రతిష్ఠించారు. ఈ పూజ వేడుకల్లో వైఎస్సార్ సీపీ నేత, జెడ్పీటీసీ బి.అనంతరాజు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవార్చుకోవాలన్నారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బి.అనంతరాజుకు శాలువ కప్పి పూల మాల వేసి మెమోంటో అందజేసి ఘనంగా సన్మానించారు..కమిటీ ద్వారా భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు ఈశ్వరప్ప, నరసప్ప లైన్మాన్ మూర్తి పవన్ తదితరులు పాల్గొన్నారు.


దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీ వేంకటేశ్వరస్వామి మూలవిరాట్

# జీవ వైవిధ్య పంటలతో రైతన్నకు ధనం, దేశానికి ఆరోగ్యం

## గంటాపురంలో ఏటీఎం మోడల్, పిఎండిఎస్ మోడల్ విత్తనాల సాగు..

**బత్తలపల్లి, డిసెంబర్ 7 :**
రసాయనాలకు స్వస్తి చెప్పి, ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అనుసరించడం ద్వారా రైతన్నలు తమ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చుని, తద్వారా దేశ ప్రజారోగ్యాన్ని కాపాడిన వారు అవుతారని ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇంచార్జ్ సాకే గంగమ్మ, ఎల్ వన్ నరసింహులు రైతన్నలకు పిలుపునిచ్చారు. ఆదివారం బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో రైతు నాగలక్ష్మి పొలంలో ఏటీఎం మోడల్, పిఎండిఎస్ మోడల్ విత్తనాలు సాగు చేసి, వాటి ప్రయోజనాలను రైతన్నలకు వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జ్ సాకే గంగమ్మ మాట్లాడుతూ జీవవైవిధ్య పంటల సాగుతో రైతన్నలకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో అధికంగా ఉండే పెట్టుబడి ఖర్చును ప్రకృతి వ్యవసాయం తగ్గిస్తుందన్నారు. రైతలన్నలు తమ ఇంటివద్ద ప్రకృతి సిద్ధంగా లభించే పదార్థాలను ఉపయోగించి జీవామృతం, ఘనజీవామృతం వంటి ద్రావణాలను తయారు చేసుకోని ఈ ద్రావణాలను పంటలకు పిచికారి చేయడం వలన రసాయన ఎరువులు, పురుగుల మందుల కోసం పెట్టే భారీ ఖర్చు తగ్గుతుందన్నారు. తద్వారా రైతుకు నికర ఆదాయంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం, దేశ సేవ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని స్పష్టం చేశారు. రసాయనాలు లేని పోషక విలువలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం వలన ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల


ఏటీఎం మోడల్, పిఎండిఎఫ్ మోడల్ విత్తనాల సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ అధికారులు, రైతన్నలు

బారిన పడకుండా ఉంటారన్నారు.

ప్రతి రైతన్న తాను పండించిన రసాయన రహిత ఆహారాన్ని ప్రజలకు అందించడం ద్వారా దేశ ఆరోగ్యాన్ని కాపాడిన వారు అవుతారని పేర్కొన్నారు. రైతులు తప్పనిసరిగా జీవామృతం తయారు విధానాన్ని నేర్చుకొని పంటలు సాగు చేసుకోవాలని, తద్వారా రైతన్నలు ఆర్థికంగా బలోపేతమై, సమాజానికి మేలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ టు ముత్యాలప్ప, ఎన్ ఎఫ్ ఐ కీర్తన, ఎల్ త్రి లు ముల్లగురు అంబిక, అమృత, లలిత, ఎం ఎం ఎల్ ఎఫ్ రవీంద్ర నాయుడు, వీరారెడ్డి, దినేష్ బాబు, ప్రసన్న కుమార్, మల్లికార్జున, వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం

## మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి..


శ్రీ సిద్దేశ్వర స్వామికి పూలతో అలంకరణ

**అమరాపురం, డిసెంబర్ 7:**
మండల పరిధిలోని హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం రుద్రాభిషేకం, వివిధ రకాల అభిషేకాలు, పంచామృత అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. శ్రీ సిద్దేశ్వర స్వామిని పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అందజేశారు. కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి ప్రసాదం అందజేశారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి. ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి

**రొళ్ల, డిసెంబర్ 7 :**
మడకశిర నియోజకవర్గంలో జరిగిన పలు శుభాకార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. కర్ణాటకలోని బీదరకేరే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన పెళ్లి వేడుకల్లో ను రొళ్ళ మండలంలోని బంద్రేపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ముఖద్వారము కార్యక్రమంలోను శిర పట్టణంలో సిరిగంధ ప్యాలెస్ లో జరిగిన వివాహ వేడుకల్లోను పాల్గొన్నారు. అదేవిదంగా గుడిబండ మండలం గుడిబండ మండలం పిసిగిరి గ్రామంలో నామకరణ కార్యక్రమంలోను రొల్ల మండలంలోని గోట్టగురికి గ్రామంలోని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్తె శ్రీమంత కార్యక్రమంలోను అయన పాల్గొని నవ వధూవరులను


బంద్రేపల్లి ఆంజనేయ స్వామి ముఖాద్వారం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్నా మాజీ ఎమ్మెల్సీ గుండుమల


గుడ్డుగురికి పంచాయతీ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్తె సీమంతం వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ గుండుమల తిప్పేస్వామి తోపాటు రాష్ట్ర వక్కాలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిగా సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప,రోళ్ళ మండల కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో డైరెక్టర్ భరత్ కుమార్, క్లస్టర్ కో కన్వీనర్ మారుతి,మండల తెలుగు యువత అధ్యక్షులు యూనిట్ ఇంచార్జ్ హేమంత్, మండల బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు,నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,ఐటీడీపి అధ్యక్షులు నాగేంద్ర, డీలర్ మంజునాథ్,సింగిల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, కోట్ల రంగే గౌడ్, రామచంద్ర, కిష్టప్ప, నరసింహారెడ్డి, లోకేష్, సిద్దరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మారెమ్మ దేవికి వడిబియ్యం, ఊరేగింపు

**అమరాపురం, డిసెంబర్ 7:**
కర్ణాటక రాష్ట్రం పావగడ నియోజకవర్గం నిడుగల్లు పుణ్యక్షేత్రంలో శ్రీ మారెమ్మ దేవి పుట్టినిల్లు అమరాపురానికి ఊరేగింపుగా వచ్చారు. శ్రీ చిత్రలింగేశ్వర స్వామి చెల్లెలు శ్రీ మారెమ్మ దేవిని దక్షిణ గొల్ల హట్టి యాదవ కులస్తులు స్వాగతించి పూజలు నిర్వహించారు. అమరాపురం గ్రామంలో శ్రీ మారెమ్మ దేవిని మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఉత్తర గొల్ల హట్టి, దక్షిణ గొల్ల హట్టి ప్రాంతంలో గల ఇండ్లలో మహిళలు


అర్చకులు కాటప్ప స్వామికి సన్మానం చేస్తున్న దృశ్యం. భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం


శ్రీ మారెమ్మ దేవికి వడి బియ్యం అందజేస్తున్న మహిళలు

శ్రీ మారెమ్మ దేవికి వడి బియ్యం అందజేశారు. దక్షిణ గొల్ల హట్టిలో వెలసిన శ్రీ చిత్రలింకేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మారెమ్మ దేవికి అభిషేకం, కుంకుమార్చన, పంచామృత అభిషేకం, వివిధ రకాల పూజలు అర్చకులు దేవరాజు స్వామి, కట్టప్ప స్వామి, నరేష్ స్వామి పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మారెమ్మ దేవికి కుంకుమార్చన పూజలు, నిర్వహించి అమ్మవారికి వడ బియ్యం అందజేశారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు.


శ్రీ మారెమ్మ దేవికి పూలతో అలంకరణ. శ్రీ మారెమ్మ దేవికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు. శ్రీ మారెమ్మ దేవిని ఊరేగిస్తున్న దృశ్యం


కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

# గ్రామాల్లో కొనసాగుతున్న కోటిసంతకాల సేకరణ

**తనకల్లు, డిసెంబర్ 7:**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ ఆదేశాలతో తనకల్లు మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతొంది. తనకల్లు మండల పరిధిలోని మల్రెడ్డిపల్లి పంచాయతీ నడిమీకుంటపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి,చిన్న వెంకటరమణ రెడ్డి, పెద్ద వెంకటరమణ రెడ్డి, రామ చంద్ర రెడ్డి, కె వెంకటశివ, కె కృష్ణ రెడ్డి, బి కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సోమల ప్రకాష్

**ముదిగుబ్బ, డిసెంబర్ 7:**
కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సోమల ప్రకాష్ నియమితులయ్యారు. పుట్టపర్తి బీజేపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముదిగుబ్బకు చెందిన సోమల ప్రకాష్ నాయుడును భాజపా కిసాన్ మోర్చా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు.. పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని జిల్లా బిజెపి అధ్యక్షులు శేఖర్ అందజేశారు. పార్టీలో పట్టణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కీలక హోదాలలో అంచెలంచెలుగా ఎదిగి పార్టీ పట్ల విశ్వాసం, క్రమశిక్షణను చాటుకున్నందుకు సోమల



ప్రకాష్ నాయుడికి ఈ బాధ్యతలు అప్పగించినట్లు నేతలు పేర్కొన్నారు. కిషన్ మోర్చా జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నిక అనంతరం ప్రసంగించిన ప్రకాష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర నాయకులు పివిఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి తదితరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని, రైతు సంక్షేమం తమకు ప్రాధాన్యం అన్న ఆయన, పార్టీ బలోపేతం కోసం గ్రామాల నుంచి మండలాల వరకూ బిజెపి కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్, అశోక్ కుమార్, శివకుమార్ జిల్లా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు. సోమల ప్రకాష్ నాయుడు నియామకంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

# చంద్రబాబు చిత్రపటానికి దివ్యాంగుల క్షీరాభిషేకం

**బత్తలపల్లి, డిసెంబర్ 7 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలకు సంతోషం వ్యక్తం చేస్తూ, బత్తలపల్లి దివ్యాంగులు ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో దివ్యాంగులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటం ఏర్పాటు చేసి పాలభిషేకం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, ముఖ్యమంత్రి దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపేందుకు రూపొందించిన ఏడు కీలక పథకాల పట్ల తమ కృతజ్ఞతను తెలియజేశారు. ఈ పథకాలు తమ ఆర్థిక, సామాజిక భద్రతకు ఉపయోగపడతాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తెదేపా మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఉమ్మల చంద్రశేఖర్, నెత్తివారంపల్లి కిష్టయ్య, వికలాంగుల సంఘం మండల నాయకులు జనార్ధన్ నాయుడు, శివయ్య, రామాంజనేయులు తదితరులున్నారు.


చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు, టిడిపి నాయకులు

# దీపిక సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్ప కెంచుయాదవ్..*

**అగళి, డిసెంబర్ 7 :**
ప్రపంచస్థాయి అంధ మహిళల టి -20 క్రికెట్ వరల్డ్ కప్‌లో భారత జట్టుకు సారథ్యం వహించి అద్భుత విజయాన్ని దేశానికి అందించిన మడకశిర నియోజకవర్గంలోని తంబాలహట్టి గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ దీపిక కు నేడు మధ్యాహ్నం 02.00 గంటలకు మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మడకశిర



శాసనసభ్యులు ఎం ఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నారు. ఆమె సాధించిన ఈ విజయం మన నియోజకవర్గానికెంతో గర్వకారణం భవిష్యత్ తరాలకుస్ఫూర్తిదాయకం.కావున ఆమెను సన్మానించే కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు,విద్యార్థులు,ఉద్యోగులు,క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసినదిగా మడకశిర ఏపీఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకెంచప్ప యాదవ్ కోరారు.

# కరికేర కాలువకు చేరిన కృష్ణాజలాలు

**అమరాపురం డిసెంబర్ 7:**
అమరాపురం మండలానికి కృష్ణాజలాలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమరాపురం మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్. గణేష్ కరికెరే గ్రామంలో నీటిని పరిశీలించారు. అమరాపురం మండలం నుంచి శ్రీ కృష్ణమ్మ జలాలు చూడడానికి మాజీ ఎంపీటీసీ చంద్రప్ప,కో క్లస్టర్ చన్నప్ప ,డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి విరుపసముద్రం మంజన్న మీసేవ నిరంజన్ వలస పంచాయతి కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, శివ, మద్దనకుంట రవి, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.


కృష్ణాజలాలను పరిశీలిస్తున్న అమరాపురం మండల నాయకులు కార్యకర్తలు కృష్ణాజలాలు పరిశీలిస్తున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్

# గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి స్థలం సిద్ధం

**పెద్దకడబూరు, డిసెంబర్ 07 :** పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి టీడీపీ నాయకులు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో స్థలం సిద్ధం చేశారు. గ్రామ శివారుల్లోని గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి టీడీపీ నాయకులు నర్సిరెడ్డి ఆదివారం జేసీబీ ద్వారా ముళ్ల కంపలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. బాపులదొడ్డి గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి త్వరలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డిచే భూమిపూజ నిర్వహిస్తామన్నారు. టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



జెసిబితో ముళ్ల కంపలను తొలగిస్తున్న దృశ్యం



జెసిబితో ముళ్ల కంపలను తొలగిస్తున్న దృశ్యం

# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**పెద్దకడబూరు, డిసెంబర్ 7:** రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ విమర్శించారు. ఆదివారం పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయం నందు రైతు సంఘం సమావేశం సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ అధ్యకతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 5వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతు సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు.

**రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక..**

రైతు సంఘం పెద్దకడబూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల కార్యదర్శిగా షేక్ ఇస్మాయిల్, సహాయ కార్యదర్శిగా దస్తగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ పటేల్, మండల అధ్యక్షులు షేక్ మహ్మద్ హుస్సేన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి షేక్షావలి, అల్లాబకాష్, ఉసేన్ బాషా, దావూద్ అలీ, వలిబాషా తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ







రైతు సంఘం మండల కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయను సన్మానిస్తున్న దృశ్యం



మృతి చెందిన చంద్రమౌళి

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకని మృతి..

**బెళుగుప్ప, డిసెంబర్ 7:** బెళుగుప్ప మండలం పరిధిలోని వెంకటాద్రిపల్లి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో వెంకటాద్రిపల్లికి చెందిన హెూటల్ చంద్రమౌళి (65) మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వెంకటాద్రిపల్లికి చెందిన చంద్రమౌళి అంగడి సరుకుల కోసం ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంలో బెళు గుప్ప కు వెళ్లి సరుకులు తీసుకుని వెంకటాద్రిపల్లి కి వస్తుండగా, శీర్పి గ్రామానికి చెందిన తిప్పేస్వామి, భార్య ద్విచక్ర వాహనంపై బెళుగుప్ప వైపు వస్తుండగా వెంకటాద్రిపల్లి గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో చంద్రమౌళి కి తలకు బలమైన గాయం తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన మరో వ్యక్తి తిప్పేస్వామి లను స్థానికులు గుర్తించి వెంటనే 108 వాహనం ద్వారా కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చంద్రమౌళి ఆసుపత్రికి తీసుకుని వెళ్లడంతో అప్పటికే మృత్యున్నట్లు వైద్యులు తెలిపారన్నారు. గాయపడిన మరో వ్యక్తి తిప్పేస్వామి కి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన చంద్రమౌళి కి శకుంతల అనే భార్య, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులను విచారించగా ఇంకా ఫిర్యాదు అందలేదన్నారు.







బిజెపి నాయకులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ



వెండి పాదుకలను ఊరేగింపుగా తీసుకువస్తున్న దృశ్యం

# సత్యసాయి బాబాకు వెండి పాదుకల వితరణ

## వైభవంగా సాయి భక్తులు నగర సంకీర్తన ..

**ఎల్ఎన్ పేట, డిసెంబర్ 6:** లక్ష్మీ నర్సు పేట గ్రామంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరం కు శ్రీకాకుళం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త భద్రాచలం,కమల దంపతులు శ్రీ సత్య సాయి బాబాకు ఆదివారం వెండి పాదుకలు వితరణ అందజేశారు.సత్యసాయి మందిర నిర్వాహకులు మబగాపు.షణ్ముఖ రావు,ద్రాక్షాయణి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్ఛారణ, మంగళవాయిద్యాల తో దాతలు పాదుకలను గ్రామ పురవీధులు గుండా ఊరేగించి శాస్త్రోక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి మందిరం లో ప్రతిష్టించారు.సాయి భక్తులు సాయి నామస్మరణతో భజన భక్తి గీతాలాపన చేశారు.అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాద స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల సత్య సాయి భక్తులు పాల్గొన్నారు.



నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

# ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ జన్మదిన వేడుకలు

**కౌతాళం, డిసెంబర్ 7:** కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ జన్మదిన వేడుకలు కౌతాళం మండలం కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సి, వెంకన్న, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్, బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్, బిజెపి మండల ట్రెజరర్ లింగన్న , జనసేన మండల నాయకులు రామాంజనేయులు, చిన్న, రాంబాబు, మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బిజెపి నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.






ఘనంగా కర్నూల్ జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ జన్మదిన వేడుకలు
జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణకి ఫోటో అందిస్తున్న పార్టీ నాయకులు

# ఆళ్లగడ్డ పీఎస్‌కు తరలిన గ్రామ సింహాలు..

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 7:** ఆళ్లగడ్డ పట్టణంలో శుక్రవారం రాత్రి ఓ వింత ఘటన చోటుచేసుకుంది. మున్సిపల్ అధికారులు వీధి శునకాలను పట్టుకునే కార్యక్రమం చేపట్టడంతో, ఒక్కసారిగా టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అలజడి నెలకొంది. ఈ సంఘటనను చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. వీధుల్లో సంచరిస్తున్న శునకాలను పట్టి వాహనాల్లోకి ఎక్కిస్తుండగా, మరోవైపు మిగతా కుక్కలు పోలీస్ స్టేషన్ ముందు గుమిగూడాయి. కొంతసేపటికి పోలీస్ స్టేషన్ పరిసరాలు గ్రామ సింహాలతో కిటకిటలాడాయి. అనంతరం మున్సిపల్ సిబ్బంది వాటిని అదుపులోకి తీసుకుని తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ ఘటన ప్రస్తుతం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.



# బనవాసి నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 6:** ఎమ్మిగనూరు మండల పరిధి జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆద్యతం సంబరంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థి, కడప జిల్లా జడ్జి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు, ఆయనతోపాటు పూర్వ విద్యార్థులు 150 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం విగ్రహావిష్కరణ చేశారు. ఏపీజే అబ్దుల్ కలాం ,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, శ్రీనివాస రామానుజన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అలాగే విద్యాలయం మొదటి ప్రిన్సిపాల్ రెడ్డప్ప విగ్రహాన్ని ఆవిష్కరించార. ప్రిన్సిపాల్ రెడ్డప్ప భార్య లలితమ్మ కార్యక్రమంలో పాల్గొని రెడ్డప్ప సేవలను కొనియాడారు,పూర్వ విద్యార్థులు తమ బాల్యాన్ని గుర్తుచేసుకొని వారి అమూల్యమైన అనుభవాలను సందేశాలను విద్యార్థులతో పంచుకున్నారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి మాట్లాడుతూ, విద్యాలయ అభివృద్ధిలో సహాపడుతున్న పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులకు జూనియర్ బాయ్స్ గర్ల్సకు సోలార్ వాటర్ హీటర్లు అందజేశారు. ఈ సహకారం మందు ముందు కూడా కొనసాగాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం వైస్-ప్రిన్సిపాల్, అబ్దుల్ రహమాన్, కాట్రగడ్డ వెంకటేశ్వర్లు, జగన్నాథ్, శిరీష,బసవరాజ్ ,వెంకటేష్ ,శశికిరణ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం




సమ్మేళనంలో పాల్గొన్న నవోదయ పూర్వ విద్యార్థులు







సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న నవోదయ విద్యార్థినులు

# శ్రీశైలంలో వైభవంగా స్వర్ణరథోత్సవం

**శ్రీశైలం, డిసెంబర్ 6:** శ్రీశైలం మహా క్షేత్రంలో ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీస్వామి అమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించారు. ఆరుద్రోత్సవంలో భాగంగా ఆదివారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.00లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైగంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవంలో సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు సంప్రదాయ నృత్యం, ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి.రమణ, జి. గంగమ్మ, డి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి, అర్చకస్వాములు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారుపాల్గొన్నారుఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



రథోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు



స్వర్ణ రథం వద్ద పూజలు చేస్తున్న అర్చక స్వాములు





రథాన్ని లాగుతున్న దృశ్యం. రథోత్సవం ముందు విన్యాసాలు చేస్తున్న కళాకారులు



మృతి చెందిన గౌరు సుజాత

## వివాహిత హత్య

**నట్టింట్లో మహిళ మృతదేహం..**
**తల వెనుక భాగంలో గాయాలు**
**మెడ ఎడమ భాగంలో కమిలిన గాయాలు**
**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అర్బన్ సీఐ వేణుగోపాల్**

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 7**

ప్రొద్దుటూరు పట్టణంలోని బొల్లారంలోని వెంకటాద్రి నగర్ లో గౌరు సుజాత(38) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు, మృతురాలి బంధువుల వివరాల మేరకు చాపాడు మండలం రాజువారి పేట గ్రామానికి చెందిన సుజాతకు ప్రొద్దుటూరు మండలం శంకరాపురం కు చెందిన రవిశంకర్ రెడ్డితో సుమారు 15 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి సంతానం లేరు. రవిశంకర్ రెడ్డి ఫైనాన్సు తో పాటు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండేళ్ల నుంచి ప్రొద్దుటూరులో నివాసం ఉంటూ ప్రస్తుతం వెంకటాద్రి నగర్ లో రెండు నెలల కిందట బాడుగ ఇంటిలో కాపురం పెట్టారు. రవిశంకర్ రెడ్డి మద్యానికి బానిసగా మారి తరచూ ఇంట్లో భార్యతోగొడవ పడుతూ ఉండేవారు. తాగుడు వల్ల ఇటీవల రవి శంకర్ రెడ్డి కి ఆపరేషన్ చేసి కడుపులో పేగును తొలగించారు. తిరిగి రవిశంకర్ రెడ్డి తాగుడుకు బానిస అయ్యారు. ఈ క్రమంలో సుజాత అత్తమామ కు ఆదివారం మధ్యాహ్నం ఫోన్ చేసి ఆయనను తీసుకొని తిరుపతి ఆసుపత్రికి వెళ్లాలని చెప్పింది. ఇది ఇలా ఉండగా సాయంత్రం 4 గంటల సమయంలో సుజాత ఇంట్లోహాలులో మృతదేహమై కనిపించింది . తల వెనుక భాగంలో రక్తం కారడంతో పాటు మెడకు ఎడమ పక్క భాగంలో నల్లటి ఉరివేసుకున్నట్లు గుర్తులు ఉన్నాయి. విషయం తెలిసిన త్రీ టౌన్ సీఐ వేణుగోపాల్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై భర్త అతని బంధువులపై బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



గౌరు సుజాత నివాసం

## అట్లూరు ఎస్ఐగా నాగకీర్తన బాధ్యతల స్వీకరణ

**అట్లూరు, డిసెంబర్ 7:**

అట్లూరు పోలీస్ స్టేషన్ సబ్ ఎన్స్పెక్టర్గా కీర్తన ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగకీర్తన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం, ఎర్రచందనం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ నాగ కీర్తన కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రామకృష్ణ సాధారణ బదిలీలలో భాగంగా కడప టూ టౌన్ పోలీసుస్టేషన్కు బదిలీపై వెళ్ళారు.



# దాసరి రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ క్రిష్ణకి ఘన సన్మానం

**రోళ్ల, డిసెంబర్ 7 :**

దాసరి రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ క్రిష్ణకి నాయకులు ఘన సన్మానం చేశారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి భవనంలో ఆదివారం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుల అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇటీవల జనసేన పార్టీ నుండి దాసరి రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్ క్రిష్ణ నియమితులు కాగా అయనతోపాటు సింగిల్ విండో డైరెక్టర్ ధనుంజయ్, మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు ప్రొగ్రామింగ్ కమిటీ సభ్యులు జనసేన పార్టీ ఐటీ శాఖ వారు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి మడకశిర టౌన్ అధ్యక్షులు యశ్వంత్, గుడిబండ మండల అధ్యక్షులు మంజునాథ్ అగళి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ ఐటి ప్రసాద్, రోళ్ళ మండలం ప్రధాన కార్యదర్శి బాబు రెడ్డి, సినియర్ నాయకులు రాధాక్రిష్ణ, బుళసముద్రం పంచాయతీ నాగార్జున,వై బి హళ్ళి పవన్ కళ్యాణ్,అగళి మండల ఉపాధ్యక్షులు ఈరేగౌడ, జనసేన నాయకులు నాగేంద్ర, అమరపురం మండల నాయకులు సురేష్ జనసేన నాయకులు కార్యకర్తలు,విరి మహిళ భాగ్యలక్ష్మి దాసరి కులానికి చెందిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్బంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.





ఆనందకృష్ణను సన్మానిస్తున్న నియోజకవర్గం సమన్వయ కర్త రంగస్వామి



ఆనందకృష్ణను సన్మానించిన జనసేన నాయకులు

# వైభవంగా శ్రీకృష్ణ దేవస్థానంలో నవరంగా పూజ

**అమరాపురం, డిసెంబర్ 7:**

మండల పరిధిలో కే.శివరం పంచాయతీ కె. గొల్ల హట్టి గ్రామంలో నూతనంగా కృష్ణ దేవాలయ నవరంగం పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎన్. గణేష్ ,డైరెక్టర్ దాదా పీర్, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, కో క్లస్టర్ చన్నప్ప, మండల డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి విరుపసముద్రం మంజన్న, మీసేవ నిరంజన్, వలస పంచాయతి కన్వీనర్ బిఎస్ నాగరాజు, ముద్దనకుంట రవి రఘు, శివ, నాగరాజు, శివరం పంచాయతీ కూటమి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణ దేవస్థానంలో నవరంగ పూజలో పాల్గొన్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ అనంతరాజు



కె. గొల్లహట్టిలో నిర్మించిన శ్రీ కృష్ణ దేవాలమం, దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న జడ్పీటీసీ అనంతరాజు గ్రామస్థులు

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

**అమరాపురం, డిసెంబర్ 7:**

అమరాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వ్యాధి నిపుణులు సాయి కృష్ణ నేత్రాలయం హిందూపురం డాక్టర్ కృష్ణమోహన్ జింక వారి సిబ్బంది ఆదివారం కంటి పరీక్షలు నిర్వహించారు. 30 మందికి కంటి జబ్బు ఉండడంతో ఆపరేషన్ నిమిత్తం సోమవారం హిందూపురం శ్రీ సాయి కృష్ణ నేత్రాలయం నకు తీసుకొని వెళ్తారని నిర్వాహకులు రమేష్ బాబు పేర్కొన్నారు.. వీరికి ఉచితంగా ఆపరేషన్ కంటి అద్దాలు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



కంటి పరీక్షలకు పేర్లను నమోదు చేస్తున్న దృశ్యం

# స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి..**

**దువ్వూరు, నవంబర్ 7:**



దువ్వూరు మండల ప్రజలు స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని స్థానిక ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి పేర్కొన్నారు. స్క్రబ్ టైఫస్ చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ వ్యాధి, ఇది సాధారణంగా పొలాలు, గడ్డి, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందన్నారు. కాటు వేసిన చోట నల్ల మచ్చ (ఎస్కార్) ఏర్పడుతుందని, తీవ్రమైన జ్వరం వస్తుందన్నారు.ఈ వ్యాధి ప్రధాన లక్షణాలు 5 రోజులకంటే ఎక్కువ జ్వరం, శరీరంపై నల్ల మచ్చ/ఎస్కార్, తలనొప్పి, శరీర నొప్పులు, శ్వాసలో ఇబ్బంది, బలహీనత ఉంటాయన్నారు. రక్త పరీక్ష (ఎల్జిఎం ఎలిసా)తో ఈ వ్యాధిని నివారించవచ్చున్నారు. డాక్టర్ ఇచ్చే డాక్సీసైక్లిన్ లేదా అజీత్రోమైసిన్ మందులతో పూర్తిగా నయం అవుతుందన్నారు. జ్వరం ఎక్కువ రోజులు ఉన్నవారు తక్షణం వైద్యుని సంప్రదించాలన్నారు. పొలాలు లేదా గడ్డి ప్రాంతాలకు వెళ్లేప్పుడు పూర్తి చేతుల షర్టులు, పూర్తి ప్యాంట్, మూసివున్న బూట్లు ధరించాలన్నారు. చిగ్గర్ కాట్లను నివారించడానికి డియంపి,బెంజ్యల్, బెంజ్ంటే, డఈఈటీ ఉన్న రిపెలెంట్లు చర్మంపై/బట్టలపై ఉపయోగించలన్నారు. నేలపై కూర్చోవడం, వాలడం అవసరైతే గుడ్డ/పరుపు ఉపయోగించాలన్నారు. చుట్టుపక్కల గడ్డి, పొదలు తొలగించాలన్నారు. మైట్ నివాసాలను తగ్గించడానికి కీటకనాశకాలు ఉపయోగించాలన్నారు. ఇళ్ల చుట్టూ శుభ్రత, ఎలుకలను నియంత్రించు కోవడం వలన ఈ వ్యాధికి దూరం ఉండొచ్చని తెలిపారు. మండలంలోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు.

# ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేయించండి

**డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..**

**బద్వేల్ , డిసెంబర్ 7:**



ప్రధానమంత్రి ఆవాస్ యోజన – ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు ప్రక్రియ సోమవారం నేటి తో ముగుస్తుందని కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు అర్హులైన ప్రతి ఒక్క పేదవానితో దరఖాస్తులు చేయించాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు. ఆదివారం చరవాణిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ప్రజలకు సొంత ఇల్లు నిర్మించుకు నేందుకు కూటమి ప్రభుత్వం
అందరికీ ఇల్లు పథ కాన్ని అమలు చేసి సొంత ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మంజూరు చేస్తుం దని తెలిపారు. అర్హు లైన లబ్దిదారులకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివేషణ స్థలాన్ని కేటాయిస్తుందని తెలిపారు. సొంత ఇల్లు లేని కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు ప్రభుత్వం సాయం అందిస్తుందని, అర్హులైన పేదలు గ్రామ సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రేషన్ కార్డు లేని వారు కూడా నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసేందుకు సచివాలయాలకు వెళ్లిన సమయంలో దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయమని ఎవరైనా సచివాలయ సిబ్బంది నిరాకరిస్తే వెంటనే తమ దృష్టికి, లేదా తమ కార్యాలయం సిబ్బంది. దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకొని పెట్టిన దరఖాస్తు నమోదు చేయిస్తారని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.



నూతన ఎస్సై నాగ కీర్తన, బదిలీపై వెళ్తున్న రామకృష్ణకు సన్మానం చేస్తున్న అరవ శ్రీనివాసులు రెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య

# నూతన ఎస్సై నాగ కీర్తన బదిలీపై వెళ్తున్న రామకృష్ణకు సన్మానం

**అరవ శ్రీనివాసులు రెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య..**

**అట్లూరు డిసెంబర్ 7:**

అట్లూరు మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగ కీర్తన, బదిలీపై కడపకు వెళ్తున్న రామకృష్ణను తెలుగుదేశం పార్టీ మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బొకే, శాలువాతో సన్మానించి, డ్రై ఫ్రూట్స్ అందజేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులు రెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య , కూటమి నాయకులు, నవీన్ రెడ్డి, పో త్త పి. నరసింహ, మట్టి ఈశ్వర్ రెడ్డి, బోవిల్ల. హరికృష్ణ రెడ్డి, దేవర వెంకటేష్, బాలకృష్ణ, కాసల.టైలర్ ఐవారయ్య, సిగే రవి తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్సై నాగ కీర్తనను కలిసి మాట్లాడుతున్న వైసీపీ నాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి

# నూతన ఎస్సైని కలిసిన వైసీపీ నాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి

**అట్లూరు డిసెంబర్ 7:**

అట్లూరు మండల నూతన ఎస్ఐగా నాగ కీర్తన ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అట్లూరు మండల వైయస్సార్ సిపి నాయకుడు మరియు కొండూరు గ్రామపంచాయతీ అధ్యక్షుడు కువైట్ ఎన్నారై దున్నుతల రాజగోపాల్ రెడ్డి ఎస్ఐ నాగ కీర్తన ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దృశ్యాలువతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. రాజగోపాల్ రెడ్డి వెంట పళ్లెం వెంకట నర్సారెడ్డి, బోవిల్ల. తిరుపాలైడ్డి, దున్నుతల వంశీకృష్ణారెడ్డి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



నూతన ఎస్సై నాగ కీర్తనను కలిసి సన్మానిస్తున్న వైసీపీ నాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి

# సరికొత్త ఆన్లైన్ మోసాలకు తెరలేపుతున్న కేటుగాళ్లు..

**పాత నాణేలకు, పాత నోట్లకు లక్షలు ఇస్తామని కుచ్చుటోపీ..**
**ఆన్లైన్ మోసగాళ్ల వలలో చిక్కుకుంటున్న అమాయకులు..**

అరుదైన నాణేలు, నోట్లు సేకరించడం కొందరి హాబీ. చక్రవర్తుల, నవాబుల కాలం నాటి నాణలకు, నోట్లకు కొంతమంది ఔత్సహికులు కొన్ని అరుదైన వాటికీ వేల రూపాయలు ఇచ్చి సొంతం చేసుకోవడం వాటిని ప్రదర్శనలలో పెట్టడుం కొందరికి హాబీ. ఐతే దీన్ని అవకాశంగా మార్చుకొని కొందరు మోసగాళ్లు ప్రచార మాధ్యమాలలో









ప్రకటనలు గుప్పిస్తూ అమాయకులను బుట్టలో వేసుకొని వారి అకౌంట్లు ఖాళీ చేస్తున్నారు. ప్రకటనలను చూసి ఆశపడి మోసగాళ్లు ఇచ్చిన ఫోన్ నంబర్లకు ఫోన్ చేయగానే అవతలి వారు వాట్సప్ కాల్ చేసి, లేదా రికార్డు చేసుకున్న మెసేజ్ వినిపిస్తారు. మీ వద్ద ఉన్న పాత నోట్ లేదా పాత నాణెం ఫోటో వాట్సప్ లో పెట్టి, పాస్పోర్ట్ సైజు ఫోటో, మీఇంటి చిరునామా పెట్టమని అంటారు. అవి పెట్టగానే మీకు 16 లక్షలు ఇస్తామని ఐతే రిజర్వుబ్యాంకు అనుమతి తీసుకునేందుకు కేవలం రూ. 750 ఫోన్ పే ద్వారా పంపమని మెస్సేజ్ పెడతారు. మీ డబ్బు చేరిన 2 రోజుల్లో మా ప్రతినిధి మీ ఇంటికి వచ్చి 16 లక్షల రూపాయలు మీకు అందచేస్తారని వ్యాట్సప్ కాల్ ద్వారా కబురు చేస్తారు. మనం లక్షలు వస్తాయని ఆశపడి కేవలం రూ. 750 ఏమ్ భాగ్యమని పొరపాటున ఫోన్ పే చేయగానే మీ బ్యాంకు అకౌంట్ మొత్తం ఖాళీ చేస్తారు. మీరు ఫోన్ పే ద్వారా డబ్బులు వారి అకౌంట్ వేసేవరకు మీకు ఎన్ని సార్లైనా ఫోనచేస్తారు. మీ బ్యాంకు అకౌంట్ కాళీ చేసిన సెకండ్స్ లోనే వారి ఫోన్ నెంబర్ మూగ పోతుంది. కావున కష్ట పడకుండా లక్షలు వస్తాయని ఆశ పడితే మోసపోక తప్పదు. మీ వద్ద పాత 5 రూపాయల నోట్, నోట్ పైన ట్రాక్టర్ దున్నుతున్న ఫోటో





ఉండాలంటారు. నోట్ పైన 786 నెంబర్ ఉంటే 22 లక్షలు ఇష్టమంటారు. పాత నాణేలకు లక్షలు ఇస్తామంటారు తస్మాత్ జాగ్రత్త. ప్రజలు అప్రమత్తంగా ఉండండి, కష్టపడకుండా ఏదీ ఉద్దరకు రాదు.

– షరీఫ్,
సీనియర్ పాత్రికేయులు



కాలువపల్లి పెన్నా నది బ్రిడ్జిపై మందపైకి జీపు దూసుకుని వెళ్లడంతో మృతి చెందిన గొర్రెలు. ప్రమాదానికి కారణమైన జీపు. గొర్రెల యజమానులు ధర్నాకు దిగడంతో స్తంభించిన వాహన రాకపోకలు

# గొర్రెల మందపైకి దూసుకెళ్లిన జీపు

### 45 గొర్రెల మృతి.. మరికొన్నింటికి గాయాలు.. సుమారు 10 లక్షల రూపాయల నష్టం.. గొర్రెల యజమానుల ధర్నా.. స్తంభించిన ట్రాఫిక్..

**బెళుగుప్ప, డిసెంబర్ 7:**
బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి గ్రామం వద్ద అనంతపురం - కళ్యాణదుర్గం జాతీయ రహదారి ఎన్నా నది బ్రిడ్జిపై ఆదివారం ఉదయం గొర్రెల మందపైకి జీపు దూసుకొని వెళ్లడంతో సుమారు 45 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందడంతో పాటు మరికొన్ని గొర్రెలు పాక్షికంగా గాయపడ్డాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆత్మకూరు మండలం బి.యాలేరుకు చెందిన నాగేశ్వరరెడ్డి తన గొర్రెల మందను తన స్వగ్రామానికి తోలుకొని వెళ్తుండగా గొర్రెల మంద కాలువపల్లి బ్రిడ్జి పైకి రాగానే కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వెళుతున్న జీపు వేగంగా గొర్రెల మంద పైకి దూసుకుని వెళ్ళిందని దాంతో సుమారు 45 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందడంతో, మరికొన్ని గొర్రెలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. దీంతో వెంటనే గొర్రెల యజమాని నాగేశ్వర రెడ్డి మరికొంతమంది గొర్రెల కాపర్లు, జీపును అక్కడే అడ్డగించారు. తమకు నష్టపరిహారం చెల్లించేంతవరకు జీపుతోపాటు తమ జీవాల మృతదేహాలను కూడా తీయబోమని ధర్నాకు దిగారు.ఉదయం 10 గంటల వరకు కళ్యాణదుర్గం అనంతపురం వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వెంటనే కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, ఉరవకొండ సిఐ మహానంది, ఎస్సై శివ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ధర్నాను విరమించాలని బాధితులకు నచ్చ చెప్పారు. భూములమ్మి గొర్రెలను కొని వాటితో జీవిస్తున్న తమకు, ఈ రోడ్డు ప్రమాదంతో సుమారు 10 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు నాగేశ్వర రెడ్డి పోలీసులతో పేర్కొన్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు కదలమని భీష్మించుకు కూర్చున్నారు. చివరికి అధికారులు బాధితులతో మాట్లాడి ధర్నాతో వాహన రాకపోకలు స్తంభించడంతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారికి నచ్చ చెప్పారు. ప్రమాదాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి, బాధితులకు న్యాయం చేస్తామని అధికారులు తెలపడంతో బాధితులు ధర్నాను విరమింప చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ పేర్కొన్నారు. గతంలో ఇదే పెన్నా నది బ్రిడ్జిపై ఇద్దరు మహిళలను సిమెంట్ లారీ ఢీకొని అతి దారుణంగా మృతి చెందారని, వాహనాల అతివేగంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని, కాలువపల్లి గ్రామం ఇరువైపులా జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను గ్రామస్తులు కోరారు..



యస్ఐ శివతో వాగ్వివాదానికి దిగిన గొర్రెల కాపర్లు. బాధితులు, నాయకులతో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, ఉరవకొండ సిఐ మహానంది, ఎస్సై శివ

# శ్రీ గంగాదేవి దేవాలయం అభివృద్ధికి కృషి

### టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ . ఘనంగా శ్రీశ్రీశ్రీ గంగాదేవి ఉత్సవమూర్తి ఊరేగింపు ..

**పామిడి, డిసెంబర్ 7:**
శ్రీశ్రీశ్రీ గంగాదేవి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక బెస్తవీధిలో వెలసిన గంగాదేవి దేవాలయంలో ఆదివారం శ్రీ గంగమ్మ దేవత మూలవిరాట్, ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం చేపట్టి మహామంగళహారతి ఇచ్చారు. దేవాలయ కమిటీ వారు ప్రజానీకానికి అన్నదానం చేశారు. సాయంత్రం మంగళవాయిద్యాలతో వందలాది భక్తాదుల మధ్య శ్రీశ్రీశ్రీ గంగాదేవి ఉత్సవమూర్తి ఊరేగింపు నిర్వహించారు. గొరువయ్యల నృత్య ప్రదర్శన, చెక్క భజనలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి ర్యాలీగా శ్రీశ్రీశ్రీ గంగాదేవి దేవాలయానికి చేరుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు ,టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. దేవాలయ కమిటీ భవనం నిర్మాణాన్ని పూర్తి చేయించి ఇవ్వాలని బెస్త మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు గుమ్మనూరు ఈశ్వర్‌కు



గంగమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్



బెస్తవీధిలో పూజలందుకున్న గంగమ్మ అమ్మవారు

విన్నవించగా స్పందించిన ఆయన వచ్చే జాతరలోపు అందరి సహకారంతో భవనాన్ని పూర్తి చేయించటానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా గుర్తించి ఆపదలో ఆదుకున్నప్పుడే నిజమైన సేవకుడిగా గుర్తింపు పొందుతామన్నారు. సంపాదించిన దానిలో కొంత సామాజికసేవ, నిరుపేదలను ఆదుకోవడానికి, ఆధ్యాత్మికతకు వినియోగించటం ద్వార మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందన్నారు. సేవాదృక్పథంతో ముందుకెళ్తే నిరంతరం శ్రీశ్రీశ్రీ గంగాదేవి అమ్మవారి కృప మనపై ఉంటుందని తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తాదులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల రద్దీతో దేవాలయ ప్రాంతం కిటకిటాలాడింది. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవ, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌసుపీర, నాయకులు మహమ్మద్ రఫీ, గాదిలింగగౌడ్, కరూరు శివశంకర్, కూటమి పార్టీల శ్రేణులు, బెస్త మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు, గంగపుత్రులు, భక్తాదుల పెద్దఎత్తున పాల్గొన్నారు.



టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలికి సన్మానించిన బెస్త మత్స్యకారుల సంక్షేమ సంఘం సభ్యులు

# సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో ఎమ్మెల్యే సునీత

**ఆత్మకూరు, డిసెంబర్ 7:**
రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదివారం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించారు. స్వర్ణ కవచ అలంకరణ, ఆకుపూజ అలంకరణ చేశారు. మహానైవేద్యం , మహామంగళహారతి ఇచ్చారు. అనంతరం పల్లకి సేవలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. యాగమటపంలో భక్తుల సౌకర్యార్థం కుజదోష, కాలసర్పదోష, సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము" నిర్వహించారు. భక్తులు స్వామివారి అభిషేకం, హోమంలో విరివిగా పాల్గొన్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు దేవస్థానం నూతన పాలక మండలి, ఛైర్మెన్ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. 11 మంది సభ్యులతో కూడిన ఆలయ పాలక మండలి ఛైర్మెన్‌గా గుట్టూరు వేణుగోపాల్ రెడ్డి, 10 మంది పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. దేవదాయ శాఖ పర్యవేక్షణా ధికారి వన్నూరు స్వామి ఆధ్వర్యంలో ఈ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ విచ్చేసి పాలగ మండల సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంపనూరు గ్రామ పంచాయితీ పెద్దలు, గ్రామ ప్రజలు, మండల ప్రజా ప్రతినిధులు, మండల ఉన్నతధికారులు, గ్రామ పంచాయితీ కార్యాలయం సిబ్బంది, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు, శ్రీ కార్తికేయ గోశాల నిర్వాహకులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీ సాధిద్దాం

### హనకనహల్ అభివృద్ధికి 56.50 లక్షలు మంజూరు .. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ..

**కనేకల్ , డిసెంబర్ 7:**
త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు అన్ని విభాగాలలో పోటీచేసిన అన్ని స్థానాల్లో అఖండ మెజారిటీ సాధించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కనేకల్లు మండలం హనకనహాల్ గ్రామంలో ఏర్పాటుచేసిన సిసి రోడ్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ ప్రభుత్వం విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని దివాలా తీయించిందన్నారు. జగన్ అనే రాక్షసుడు అన్ని వ్యవస్థలను కుప్పకూలిచి రాష్ట్రానికి పది లక్షల కోట్ల అప్పు మిగిల్చారని ధ్వజమెత్తారు. ఈ కష్టతర పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించగలరన్న విశ్వాసంతో 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టి అధికారాన్ని అప్పగించారన్నారు. రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్ దిశగా నడిపించేందుకు అప్పటి నుండే చంద్రబాబు కంకణ బుద్ధులయ్యారన్నారు. కష్టాలు ఎప్పుడు వచ్చినా... ప్రజలకు ఆయన గుర్తుకు రావడం, అదే నమ్మకంతో ఆయన కూడా విరామం ఎరుగక కష్టపడి పనిచేయటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమన్నారు. రాష్ట్రంలో అసలు, సిసలైన అభివృద్ధి చంద్రబాబు ద్వారానే సాధ్యమవుతుందని మరోసారి నిరూపితం అవుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే... ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడం ఓ చరిత్రన్నారు. సామాజిక పెన్షన్ల పెంచడంతో పాటు ప్రతినెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి ఇవ్వడం జరుగుతోందని గుర్తు చేశారు. అలాగే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. మరో వైపు రాష్ట్ర అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడిదారులను ఆహ్వానించి రూ.13.50 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ రకాల పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టారన్నారు. తద్వారా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అభివృద్ధికి ఎక్కడ లోటు రానివ్వడం లేదన్నారు. ఒక్క హనకనహాల్ గ్రామానికి వివిధ పనులకు ఈ 17 నెలల్లోనే



హనకనహల్‌లో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

సుమారు రూ.56.50 లక్షలు మంజూరు చేశామన్నారు. వీటితో పాటు సొల్లాపురం, బెలుగుప్ప రహదారుల మరమ్మతు, కల్వర్టుల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రధాన మోడీ ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ మేదస్సులతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం అవుతోందన్నారు. వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీ క్యాడర్ చెక్కుచెదరలేదన్నారు. దృఢ సంకల్పంతో వైకాపా వారిని దీటుగా ఎదిరించి పార్టీ కోసం పని చేసిన బలమైన కార్యకర్తలు ఈ గ్రామంలో ఉన్నారన్నారు. అదే విశ్వాసం, అంతే దృఢ సంకల్పంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పోరాడాల్సి వస్తోందన్నారు.

ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులు అఖండ విజయం సాధించే దిశగా కలసికట్టుగా పని చేయాల్సి ఉందన్నారు. ఏప్రిల్ నుండి దశల వారీగా జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టాలని పార్టీ కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉప్పర సగర చైర్మన్ ఆనంద్ రాజ్,మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి, మాజీ కన్వీనర్ లు లాలెప్ప సుదర్శన్, రూరల్ బ్యాంక్ అధ్యక్షుడు నాగార్జున, చెరువు సంఘం అధ్యక్షుడు బిటి రమేష్, మార్కెట్ యార్డ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాంద్ బాషా, సహకార బ్యాంక్ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాలయంలో ఘనంగా ఆరుద్ర నక్షత్రం పూజలు

**రొళ్ల డిసెంబర్ 7 :**
మండల పరిధిలోని రొళ్ల కొండ వద్ద వెలసిన శివాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రాన్నీ పురస్కరించుకుని శ్రీ ఉమామహేశ్వర స్వామికి బ్రాహ్మీ ముహూర్తంలో సుప్రభాత సేవ, లఘున్యాసపారాయణం,శ్రీ రుద్రం పూజలు నిర్వహించారు. అనంతరం పంచామృతమ వివిధ అభిషేక ద్రవ్యాలతో అభిషేకాలతో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మోహన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు అందుకొన్న ఈశ్వర స్వామి

# యాదవుల ఆత్మీయ సమ్మేళనం



యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం

**గుత్తి, డిసెంబర్ 7:**
పట్టణంలోని తాడపత్రి రోడ్డులు ఉన్న శ్రీకృష్ణ మందిరం ఆవరణలో గుంతకల్లు నియోజకవర్గం స్థాయి యాదవుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో యాదవుల యొక్క ఐక్యత వర్ధిల్లాలని ముక్తకంఠంతో నినదించారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వతంత్రులుగా బరిలో నిలిచి గెలుపోటములను నిర్ణయిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి లాయర్ రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, రాష్ట్ర యాదవ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుత్తి మండల యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం యువజన కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, గుత్తి మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ వరలక్ష్మి యాదవ్, మహిళా ఉపాధ్యక్షురాలు రాధా యాదవ్,ఉపాధ్యక్షులు శంకర్ మహదేవ్, నంద్యాల శ్రీనివాసులు, అశోక్, తిరుపాల్, వీరాంజనేయులు, నంద్యాల ఆది రెడ్డి యాదవ్, నరసింహులు, ఇసురళ్ళా పల్లి కిట్ట, సెక్రెటర్లు సూర్యనారాయణ, బలరాముడు, మెకానిక్ రాము మాధవయ్య,ట్రెజరర్లు చిన్నఓబయ్య యాదవ్, ఓబులరాజు ఓబులప్ప, యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.



యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గం నాయకులు

# కైలాసనాథునికి మహాభిషేకం

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 7:**
నగరంలోని వివిధ శైవ క్షేత్రాలలో కైలాసనాథునికి విశేష అభిషేకాలను నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం శ్రీ అనంతేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం మార్గశిర ఆరుద్ర నక్షత్ర ను పురస్కరించుకొని తెల్లవారుజామున 3:30 గంటల నుండి తెల్లవారుజామున ఏడు గంటల వరకు విశేష పూజలను నిర్వహించారు. భక్తుల స్వహస్తములతో గణపతి పూజ మరియు అనంతేశ్వర స్వామి వారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం, సుగంధ ద్రవ్యములతో గంగాభిషేకంరజిత బిల్వపత్రాలు. వివిధ రకాల పుష్పాలతో స్వామి వారికి అర్చన, అష్టోత్తరంఆచరించారు. మంగళ హారతి అనంతరం ప్రసాద వితరణ చేశారు . కార్యక్రమం లో భక్తులు ఆలయ అధ్యక్షులు జూటూరు అరవింద్ వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజ మల్లికార్జున, సురేష్, ప్రసాద్, చెన్నకేశవులు, భాను, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, నాగభూషణం, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. శారదనగర్‌లోని శ్రీ శృంగేరి శంకరమఠంలో శ్రీ చంద్ర మౌలేశ్వర స్వామికి ఆలయ అర్చకులు పంచామృత అభిషేకాలు, నక్షత్ర హారతులతో పూజలు నిర్వహించారు.



శంకరమఠంలో అభిషేకం చేస్తున్న అర్చకులు



శివ బాలయోగి ఆశ్రమంలో అభిషేకం చేస్తున్న భక్తులు



# ఉస్తాద్ భగత్‌సింగ్ అప్‌డేట్




పవన్ కళ్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. మైత్రీ మూవీస్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రం గురించి అప్‌డేట్ గురించి ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు.పవన్ కళ్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' మైత్రీ మూవీస్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రం గురించి అప్‌డేట్ గురించి ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు. 'గబ్బర్ సింగ్'తో పవన్‌కు, హరీశ్ శంకర్‌కు చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్ ఇచ్చిన మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీప్రసాద్ దానికి మించిన సంగీతం అందిస్తున్నారు. త్వరలో ఈ చిత్రం నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతుంది. ఇటీవల మేకింగ్ వీడియో గ్లింప్స్ విడుదల చేశారు దర్శకుడు. తాజాగా దీని అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. డిసెంబర్ 9 సాయంత్రం ఆరున్నర గంటలకు సాంగ్ ప్రోమో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.ఈ పాటకు భాస్కరభట్ల రవికుమార్ సాహిత్యం అందించగా విశాల్ దద్లాని ఆలపించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో పవన్ కళ్యాణ్ సరసన రాశీ ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటించారు. ఆల్రెడీ సినిమా షూటింగ్ కంప్లీట్ అయ్యింది. వచ్చే ఏడాది థియేటర్లలోకి సినిమాను తీసుకు రావడానికి సన్నాహాలు

# లోకేష్ కనకరాజుతో మూవీ వుంటుంది- అమీర్



బాలీవుడ్ హీరో ఆమిర్‌ఖాన్ తమిళ దర్శకుడు లోకేశ్ కనకరాజు కాంబినేషన్‌లో ఓ సినిమా ఖరారైన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయినట్లు రెండ్రోజులుగా రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఆమిర్‌తో అనుకున్న కథను మరో హీరోతో తీసే ప్రయత్నం చేస్తున్నారంటూ ప్రచారం జరిగింది. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో దీనిపై ఆమిర్ స్పందించారు. లోకేశ్ కనకరాజుతోనే తన తదుపరి చిత్రం ఉంటుందని స్పష్టం చేశారు. 'ఇటీవల లోకేశ్ తనతో ఫోన్‌లో మాట్లాడారు. త్వరలోనే ముంబై వచ్చి పూర్తి స్క్రిప్ట్ వినిపిస్తానని చెప్పారు. ఇకపై ఏడాదికో సినిమా చేయాలనుకుంటున్నా' అన్నారు.అలాగే వ్యక్తి జీవితానికి సంబంధించిన ఓ విషయంపై ఆయన మాట్లాడారు. 'నా మాజీ భార్యలు, రీనా, కిరణ్ రావు.. ఇద్దరూ మంచి వ్యక్తుఉల. ఇప్పటి మేమంతా ఒకటే కుటుంబంలా ఉంటాం. 60 ఏళ్ల వయసులో మళ్లీ ప్రేమలో పడతానని అనుకోలేదు. ఇలాంటి సమయంలో గౌరీ స్ప్రాట్ లాంటి వ్యక్తి పరిచయమవ్వడం అదృష్టమని అన్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ తెరకెక్కించిన 'కూలీ'లో ఆమిర్‌ఖాన్ నటించారు. ఆమిర్‌తో లోకేవ్ తీయబోయే సినిమా పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని కొన్ని నెలల క్రితం లోకేశ్ తెలిపారు.

# వారణాసి టీజర్ ఎప్పుడంటే..?

జక్కన్న. రాజమౌళి సినిమాలకు ప్రమోషన్స్ ఏ రేంజ్ లో ఉంటాయో అందరికీ తెలిసిందే. ఈ మూవీకి కూడా అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్నారట. ఈ తరుణంలోనే ప్రపంచ వ్యాప్తంగా ప్రమోషన్స్‌కు రాజమౌళి ఒక మెగా ప్లాన్ సిద్ధం చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో రాజమౌళి తెరకెక్కించిన "ఆర్ఆర్ఆర్" సినిమాలోని సాంగ్ ఆస్కార్ గెలుచుకోవడంతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాటి నుంచి హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ తో ఆయనకు మంచి స్నేహబంధం ఏర్పడింది. అయితే ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వంలో "అవతార్ 3: ఫైర్ అండ్ యాష్" రిలీజ్ కి రెడీ అయ్యింది. డిసెంబర్ 19 విడుదల కాబోతున్న ఈ చిత్రం.. అవతార్ సిరీస్ లో భాగంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగానే అవతార్ 3 ప్రదర్శితం కాబోతున్న థియేటర్లలో "వారణాసి" మూవీ టీజర్‌ను ప్లే చేయనున్నట్టు సమాచారం. భారతదేశంతో పాటు ఎంపిక చేసిన కొన్ని దేశాలలో "అవతార్ 3" ఇంటర్వెల్ సమయంలో టీజర్ రిలీజ్ కి ప్లాన్ చేశారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ అరుదైన డీల్ కుదిరితే మహేష్ బాబు గ్లోబల్ స్టార్‌గా ఎదగడం పక్కా అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.